11th ANNIVERSARY CELEBRATING

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 42 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 24 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 42 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 24 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఐటీ విప్లవం తర్వాత క్వాంటం విప్లవం..
# దానికి ఏపీనే నాయకత్వం

- అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్న సీఎం
- వచ్చే రెండేళ్లలో ఏపీలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు ఉత్పత్తి చేస్తామని ప్రకటన
- లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలనేది ప్రభుత్వ ప్రణాళిక అన్న చంద్రబాబు
- విశాఖ డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా మారుతోందని వ్యాఖ్య
- క్వాంటం, ఏఐ, గ్రీన్ హైడ్రోజన్‌తో ఫ్యూచర్ రెడీ ఏపీ నిర్మాణమని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**"క్వాంటం టాక్ బై సీఎం సీబీఎన్" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం చేశారు. క్వాంటం టెక్నాలజీ, భారత విజ్ఞాన చరిత్ర, దేశ-రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక దిశపై సమగ్రంగా వివరిస్తూ, అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజెంటేషన్ ద్వారా క్వాంటం ప్రోగ్రామ్‌లోని కీలక అంశాలను వివరించిన సీఎం, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే.. భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతి**

25 ఏళ్ల క్రితమే ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేసిన చంద్రబాబు, అదే తరహాలో ఇప్పుడు క్వాంటం రంగంలోనూ ముందడుగు వేస్తున్నామని చెప్పారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే, భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతామని ప్రకటించారు. విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉందని, క్రీస్తుపూర్వం 2500 నాటికే అర్బన్ ప్లానింగ్, జీరో ఆవిష్కరణ, అడ్వాన్స్ అస్ట్రానమీ వంటి రంగాల్లో భారత్ ప్రపంచానికి దారి చూపిందని వివరించారు.

ఒకప్పుడు ప్రపంచ జీడీపీలో 40 శాతం వాటా భారత్‌దేనని, 'బంగారు పిచ్చుక'గా పేరొందిన దేశం ఇప్పుడు ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం తర్వాత టెక్నాలజీ ఆధారిత సేవల రంగంలో భారత్ విప్లవం సాధించిందని చెప్పారు. గూగుల్‌కు సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్‌కు సత్య నాదెళ్ల, ఐబీఎంకు అరవింద్ కృష్ణ వంటి భారతీయులే నాయకత్వం వహించడం దేశ ప్రతిభకు నిదర్శనమన్నారు.

వివరాలు 2లో..

## ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు

క్వాంటం కంప్యూటింగ్ వైద్యం, విద్యుత్, వ్యవసా యం, వాతావరణ అంచనాలు, మెటీరియల్స్ డిస్క వరీ వంటి రంగాల్లో మానవాళికి విప్లవాత్మక మా ర్పులు తీసుకువస్తుందని చెప్పారు. ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామ ని గతంలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసిన సీఎం.. క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వందకోట్లు ఇస్తామ న్నారు. 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్'ను భారతీయులు అందిపుచ్చుకోవాలని, ఏపీ ఏ టెక్నాలజీ విప్లవానికైనా నాయకత్వం వహిస్తుందన్నారు. విద్యార్థులు ఈ విజన్‌ను అందిపుచ్చుకుంటే భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మెడిసిన్ పని చేయకుంటే శస్త్రచికిత్స అవసరం

### అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ



- బంగ్లాతో దౌత్యానికి సమయం దాటి పోయింది శస్త్ర చికిత్స అవసరమన్న హిమంత
- చికెన్స్ నెక్'ను భారత్ కాపాడుకోవాల్సి ఉందని వ్యాఖ్య
- ఆందోళన అంతా వ్యూహాత్మకంగా కీలకమైన చికెన్స్ నెక్ గురించేనని వ్యాఖ్య

వివరాలు 2లో..

## చైనా, పాకిస్థాన్‌తో వివాదాలు..

### యుద్ధాలకు సిద్ధంగా ఉండాలని సీడీఎస్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు

- ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు సవాళ్లుగా ఉన్నాయన్న అనిల్ చౌహాన్
- ఇద్దరు ప్రత్యర్థులు అణుసామర్థ్యం కలిగి ఉన్నారన్న సీడీఎస్
- ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని వ్యాఖ్య

వివరాలు 2లో..





## సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారు

- పీకుడు భాష ప్రజలకు ఉపయోగపడదన్న బొత్స
- ప్రభుత్వం ఫెయిల్ అయిందని వ్యాఖ్య
- ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు

**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనా రాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో పీకుడు డైలాగులు వినిపించ వచ్చని, కానీ, ఇలాంటి డైలాగులు ప్రజలకు ఉపయోగపడవని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీల పీపీపీలపై మాట్లాడితే చర్యలు ఉంటాయంటూ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాదని జోస్యం చెబుతున్నారని విమర్శిం చారు. పీకుడు భాష డైలాగులకు పనికొస్తాయే కానీ, ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగపడదని అన్నారు. చేవ, సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారని, చేతలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గోతులు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని... అయితే, అది ఏ సంవత్సరమో ఆయన చెప్పలేదని బొత్స ఎద్దేవా చేశారు. ఎదుటి వ్యక్తిని తూలనాడటం రాజకీయాల్లో మంచిది కాదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఫెయిల్ అయిందని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మారు వేషాల్లో వెళ్లి పరిశీలిస్తే ప్రజల సమస్యలు వారికి అర్థమవుతాయని చెప్పారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

వివరాలు 2లో..

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

- ఏవోబీ సరిహద్దులో లొంగిపోయిన 22 మంది మావోలు
- లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు
- లొంగిపోయిన మావోయిస్టులపై రూ.2.18 కోట్ల రివార్డు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రఒడిశా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒడిశా మల్కాన్‌గిరి జిల్లాలో 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, ఆరుగురు ఏరియా

వివరాలు 2లో..

## ఏపీ లాయర్లకు గుడ్ న్యూస్.. రూ.5.60 కోట్ల సంక్షేమ సాయం మంజూరు

- 54 మంది న్యాయవాదుల కుటుంబాలకు మరణానంతర ప్రయోజనాలు
- 137 మందికి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం
- నిధులు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో న్యాయవాదులకు ఏపీ బార్ కౌన్సిల్ న్యాయవాదుల సంక్షేమ కమిటీ గుడ్‌న్యూస్ చెప్పింది. లాయర్లకు మరణానంతర ప్రయోజనాలు, వైద్య ఖర్చులు, పదవీ విరమణ ప్రయోజనాల కింద ఆర్థిక సాయం అందించేందుకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ కమిటీ ఆమోదించింది. ఈ మేరకు నిర్వహించిన

వివరాలు 2లో..



## శ్రీహరికోటలో బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం

- అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్-6ను మోసుకెళ్లనున్న ఎల్‌వీఎం3-ఎం6
- శ్రీహరికోటలో 24 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభం
- ఉదయం 8.54 గంటలకు నింగిలోకి ఎగరనున్న రాకెట్

వివరాలు 2లో..



## ఏపీలో క్వాంటం కోర్సులు...

### ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ



- యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం టెక్నాలజీ కోర్సులు
- పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటుకు ఆదేశం
- ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- 50 వేల మంది టెక్ విద్యార్థులకు క్వాంటం నైపుణ్యాలపై శిక్షణకు లక్ష్యం
- 2026 జనవరిలో స్టూడెంట్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహణకు నిర్ణయం

వివరాలు 2లో..

## బంగ్లాదేశ్ లో అరాచకం... మళ్లీ సైనిక పాలన భయాలు!

- శాంతిభద్రతల వైఫల్యంతో యూనస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- దేశంలో మళ్ళీ సైనిక పాలన వస్తుందనే బలపడుతున్న ఆందోళనలు
- గతంలో పలు సైనిక తిరుగుబాట్లను చూసిన బంగ్లాదేశ్ చరిత్ర
- బంగ్లా అంతర్గత వ్యవహారాల్లో పాకిస్థాన్ ఐఎస్ఐ జోక్యంపై ఆరోపణలు
- భారత ఆస్తులకు రక్షణ కల్పిస్తామని ఆర్మీ చీఫ్ నుంచి హామీ



వివరాలు 2లో..

## కూటమి చెప్పేవన్నీ అబద్ధాలేనని ఆర్బీఐ డేటా చెబుతోంది

- తమ పాలనపై టీడీపీ-జనసేన అబద్ధాలు చెబుతోందన్న జగన్
- ఆర్బీఐ లెక్కల ప్రకారం పారిశ్రామిక వృద్ధిలో ఏపీ అగ్రస్థానంలో ఉందని వెల్లడి
- పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన అంబటి రాంబాబు
- మెడికల్ కాలేజీల స్కామ్ భయంతోనే పవన్ వ్యాఖ్యలని ఆరోపణ



వివరాలు 2లో..

## నటుడు శివాజీకి మహిళా కమిషన్ నోటీసులు

- చిక్కుల్లో పడిన నటుడు శివాజీ
- హీరోయిన్ల డ్రెస్సింగ్ పై వివాదాస్పద వ్యాఖ్యలు
- సోషల్ మీడియాలో శివాజీపై వెల్లువెత్తిన విమర్శలు
- రంగంలోకి దిగిన తెలంగాణ మహిళా కమిషన్
- కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన చైర్‌పర్సన్ నేరెళ్ల శారద



వివరాలు 2లో..

## వైకుంఠ ద్వార దర్శనాలపై వదంతులు నమ్మొద్దు

- డిసెంబర్ 30, 31, జనవరి 1న ఈ-డిప్ టోకెన్లు ఉన్నవారికే దర్శనం
- జనవరి 2 నుంచి 8 వరకు టోకెన్లు లేనివారికి సర్వదర్శనం
- టోకెన్లు లేకున్నా తిరుమలకు రావొచ్చని స్పష్టం చేసిన టీటీడీ

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

## సవాలు విసురుతున్న యురేనియం

భూగర్భజలాల్లో, బాలింతల పాలల్లో యురేనియం స్థాయిలు ఇటీవలి పరిశోధనల్లో బయటపడడం శాస్త్రవేత్తల నుంచి వైద్య నిపుణుల వరకు ఆందోళన కలిగిస్తోంది. దీని రేడియో ధార్మిక ప్రభావం కన్నా దాని రసాయన విషప్రభావమే ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో యురేనియం స్థాయిలను తగ్గించడం ప్రభుత్వవర్గాలకు ఒక సవాలుగా మారింది. సహజంగా లభించే యురేనియం ఇటీవల దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో రెండు సార్లు బయటపడింది. దేశరాజధాని ఢిల్లీలో భూగర్భ జలాల్లో యురేనియం స్థాయిలు ఎక్కువగా ఉన్నాయని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు (సిజిడబ్ల్యుబి) అధ్యయనంలో తేలింది. బీహార్‌లో ఎఐఐఎంఎస్ పరిశోధకులు, మహావీర్ క్యాన్సర్ సంస్థాన్ తల్లుల స్తన్యపాలల్లో కూడా యురేనియం అత్యధికంగా ఉన్నట్టు కనుగొన్నారు. ఈ రెండు అధ్యయనాలు ఈ యురేనియం స్థాయిలు పెరిగిపోతుండడాన్ని తీవ్రంగా పరిగణించి అత్యవసర చర్యలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నాయి. ఢిల్లీలో సేకరించిన 83 భూగర్భజలాల నమూనాల్లో 24 నమూనాలు బిఐఎస్ స్థాయిలకు మించి యురేనియం ఉందని సిజిడబ్లుబి వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం లీటరు నీటిలో 30 మైక్రోగ్రాముల వరకు యురేనియం పరిమితి ఫరవాలేదు. సహజ యురేనియం వాయువ్య భారతం లోని రాళ్లల్లో ఉంటుంది. హైడ్రొలాజికల్ పరిస్థితుల్లో రాళ్లలోంచి కరిగికరిగి నీటివనరుల్లో చివరకు భూగర్భ జలాల్లో కలుస్తుంది. పారిశ్రామిక వ్యర్థాలు, రసాయన ఎరువుల వాడకం వంటి కారణాల వల్ల యురేనియం ఆహార గొలుసులోకి చేరుకునే అవకాశం ఉంది. దీని కచ్చితమైన మూలాన్ని తెలుసుకోవడానికి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరిశోధనలు చేస్తోంది. నైట్రేట్, ఫ్లోరైడ్, స్లైనిటీ, భారీ లోహాలు కూడా అనేక ప్రాంతాల్లో ఎక్కువస్థాయిల్లో కనిపించాయి. దీనిని బట్టి నీటివనరులపై ఈ లోహ మూలకాల ప్రభావం పెరిగిందని బయటపడింది. బీహార్‌లోని ఆరు జిల్లాలకు చెందిన దాదాపు 40మంది బాలింతల తల్లిపాల నమూనాల్లో యురేనియం ఉన్నట్టు పరిశోధనల్లో తేలింది. అన్ని నమూనాల్లో యురేనియం (యు238) ఉన్నట్టు ఎయిమ్స్ ఢిల్లీకి చెందిన డాక్టర్ అశోక్‌వర్మ వెల్లడించారు. దీని గాఢత 0 నుంచి 5.25 మైక్రోగ్రాములు, లీటరు మధ్య నమోదైంది. దాదాపు 70% శిశువుల్లో యురేనియం ప్రభావం వల్ల అనేక అనారోగ్య సమస్యలువచ్చే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తల అంచనా. అయితే బాలింతల పాలల్లో యురేనియం స్థాయిలు తక్కువగా ఉన్నప్పటికీ వాటిని తాగే శిశువులు దీర్ఘకాలంలో క్యాన్సరేతర సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని, దీనివల్ల తల్లుల ఆరోగ్యం పైనా ప్రభావం పడే అవకాశం ఉన్నట్టు గుర్తించామని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే బీహార్ బాలింతల పాలలో గుర్తించిన యురేనియం స్థాయిలు సురక్షితమైన పరిమితుల్లోనే ఉన్నాయని అంటున్నారు. వాస్తవానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుమతించిన పరిమితి కంటే తాగునీటి లోనే దాదాపు ఆరు రెట్లు ఎక్కువగా యురేనియం స్థాయిలు ఉన్నాయని బయటపడింది. ముఖ్యంగా బీహార్‌లోని ఖగారియా జిల్లాలో యురేనియం సగటు స్థాయి అత్యధికంగా ఉండగా, కటిహార్‌లో ఒకే నమూనాలో అత్యధిక గాఢత నమోదైంది. అయితే తల్లిపాలలో యురేనియం స్వల్ప మోతాదులో ఉన్నప్పటికీ శిశువులకు ఎలాంటి ప్రమాదం ఉండదని మరికొందరు పరిశోధకులు అంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్ఒ) తాగు నీటిలో యురేనియం కోసం నిర్దేశించిన పరిమితి 30 మైక్రోగ్రాములు/లీటరు. తల్లిపాల నమూనాల్లో లభించిన స్థాయి (గరిష్టంగా 5.25 మైక్రోగ్రాములు/ లీటరు) ఈ డబ్లుహెచ్ఒ ప్రమాణం కంటే చాలా తక్కువగా ఉంది. శాస్త్రవేత్తల అధ్యయనం ప్రకారం తల్లి శరీరంలోకి చేరిన యురేనియంలో ఎక్కువ భాగం మూత్రం ద్వారానే బయటకు వెళ్లిపోతుంది. తల్లిపాల లోకి చేరే యురేనియం శాతం చాలా తక్కువగా ఉంటుందని తెలుస్తోంది. భూగర్భజలాల్లో యురేనియం ఉన్నట్టయితే రేడియో ధార్మిక లక్షణాల కన్నా రసాయన కాలుష్యం ఎక్కువగా పెరుగుతుందని చెబుతున్నారు. మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం ఏర్పడుతుంది. యురేనియం గనుల్లో పనిచేసేవారికి, యురేనియం ప్రాసెసింగ్ ప్లాంట్లలో పనిచేసే వారికి మూత్రపిండాలు దెబ్బతినే సమస్య ఏర్పడుతుంది. యురేనియం తక్కువ స్థాయిలో ఉన్న నీటిని తాగిన వారికి రేడియేషన్ కన్నా, రసాయన విష ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఢిల్లీలోని భూగర్భజలాల్లో రేడియో ధార్మికత బలహీనంగా కనిపించినా, మూత్రపిండాల కణాలపై దాని విష తీవ్రప్రభావమే దేశంలో తీరని సమస్యగా ఉంటోంది. యూరప్ లోని కొన్ని ప్రాంతాల్లో పర్యావరణ పరంగా ప్రేరేపితమైన మూత్రపిండాల వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ముఖ్యంగా గాలి కాలుష్యం, కొన్ని రసాయనాలకు గురికావడం మూత్రపిండాల వ్యాధులకు దోహదం చేస్తున్నట్టు పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆహారం, తాగునీటిద్వారా యురేనియం లోపలికి ప్రవేశించడం సర్వసాధారణమే అయినప్పటికీ దుమ్ముధూళి పీల్చడం ద్వారా లేదా గాయపడిన చర్మం ద్వారా కూడా యురేనియం శరీరంలోకి ప్రవేశిస్తుంది. లోపలికి వెళ్లిన తరువాత ప్రధానంగా మూత్రపిండాలపైనే యురేనియం ప్రభావం మొదట కనిపిస్తుంది. ప్రధానంగా మూత్ర నాళికలను పాడు చేస్తుంది. దాంతో అవి పనిచేయకుండా పోతాయి. యురేనియం అత్యధిక స్థాయిల్లో ఉంటే క్రమేణా కాలేయం, ఊపిరితిత్తులు, నాడీవ్యవస్థలకు హాని కలిగిస్తుంది. జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది. ఊపిరితిత్తుల్లో వాపు కనిపిస్తుంది. బరువు తక్కువ శిశువులు జన్మించడం లేదా నెలలు నిండకముందే ప్రసవించడం వంటి సంతానోత్పత్తి సమస్యలు ఎదురవుతాయి.

## మెడిసిన్ పని చేయకుంటే శస్త్రచికిత్స అవసరం

బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న ఆందోళన, అశాంతిపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్రంగా స్పందించారు. ఆ దేశంతో దౌత్యానికి సమయం మించిపోయిందని, ఇక శస్త్రచికిత్స అవసరమని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆందోళన అంతా వ్యూహాత్మకంగా కీలకమైన 'చికెన్స్ నెక్' గురించేనని ఆయన అన్నారు. దౌత్యం, ఇతర మార్గాల ద్వారా 20 నుంచి 22 కిలోమీటర్ల భూభాగాన్ని భారత్ కాపాడుకోవాల్సి ఉందని వ్యాఖ్యానించారు. మందులు పని చేయనప్పుడు ఆపరేషన్ అవసరమవుతుందని అన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ గతంలో చైనా పర్యటన సందర్భంగా 'చికెన్స్ నెక్' గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలోని ఈశాన్య ప్రాంతంలోని ఏడు రాష్ట్రాలను 'సెవెన్ సిస్టర్స్' అంటారని, అవి బంగ్లాదేశ్‌తో సముద్రం తీరం లేని రాష్ట్రాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. వారు సముద్రానికి చేరుకోవడానికి మరో మార్గం లేదని, ఈ ప్రాంతంలో సముద్రానికి మేమే రక్షకులం కాబట్టి చైనా ఆర్థిక బేస్‌ను విస్తరించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. చికెన్స్ నెక్ కారిడార్ పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి భూభాగంలో ఉంది. చికెన్స్ నెక్ అంటే కోడి మెడ వంటి సన్నని భాగం అని అర్థం. అరుణాచల్ ప్రదేశ్, అసోం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాలను భారతదేశంతో కలిపే ఈ భాగం సన్నగా కోడి మెడ భాగంలా ఉంటుంది కాబట్టి చికెన్స్ నెక్ అంటారు. ఈ ప్రాంతంలో కొంత భాగం 20 నుండి 22 కిలో మీటర్ల వెడల్పు మాత్రమే ఉంటుంది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌లకు అది దగ్గరలో ఈ చికెన్స్ నెక్ ఉంది.

## చైనా, పాకిస్థాన్‌తో వివాదాలు..

స్వల్పకాలిక, దీర్ఘకాలిక యుద్ధాలకు భారత్ సంసిద్ధంగా ఉండాలని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అణు సామర్థ్యం కలిగిన చైనా, పాకిస్థాన్ నుంచి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఐఐటీ బాంబేలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు సవాళ్లుగా ఉన్నాయని గుర్తు చేశారు. భారత్‌కు ఇద్దరు ప్రత్యర్థులు ఉన్నారని, ఆ రెండు దేశాలు అణ్వాయుధ సామర్థ్యం కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు. ఆ దేశాల నుంచి వచ్చే ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉండాలని అన్నారు. గతంలో నిర్వహించిన ఆపరేషన్ల మాదిరిగానే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి స్వల్ప, దీర్ఘకాలిక ఘర్షణలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే కొనసాగుతున్న సరిహద్దు వివాదాల కారణంగా భూతల ఘర్షణల్లో పోరాడేందుకు సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అయితే వీటిని నివారించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, హైపర్ సోనిక్స్, రోబోటిక్స్, ఎడ్జ్ కంప్యూటింగ్ యుద్ధ తీరును మారుస్తున్నాయని అన్నారు.

# బంగ్లాదేశ్ లో అరాచకం... మళ్లీ సైనిక పాలన భయాలు!

బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితులు మరోసారి సంక్షోభంలో కూరుకుపోయాయి. ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం దేశంలో శాంతిభద్రతలను కాపాడటంలో ఘోరంగా విఫలమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో దేశ పరిపాలన మరోసారి సైన్యం చేతుల్లోకి వెళుతుందేమోనన్న ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా పెరిగిపోయిన హింసాత్మక ఘటనలు, అరాచక పరిస్థితులు ఈ వాదనలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. దేశంలో నెలకొన్న హింసాత్మక పరిస్థితులపై మాజీ మంత్రి అమీర్ ఖుస్రు మహమూద్ చౌదరి వంటి నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యం కాదని, 'మాబోక్రసీ' (మూకల పాలన)గా మారిందని ఆయన ఆరోపించారు. ఇటీవల చట్టోగ్రామ్‌లోని భారత కాన్సులేట్‌పై జరిగిన దాడి ఈ ఆరోపణల తీవ్రతను తెలియజేస్తోంది. మధ్యంతర ప్రభుత్వం విఫలమవడం వల్లే దేశంలో శాంతిభద్రతలు క్షీణించాయని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లాం ఆలంగీర్ ఆరోపించారు. 2026 ఫిబ్రవరిలో జరగనున్న కీలకమైన సార్వత్రిక ఎన్నికలు, దేశవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణకు ముందు భద్రతా వైఫల్యాలు సైనిక జోక్యానికి దారితీయవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బంగ్లాదేశ్ చరిత్రను పరిశీలిస్తే సైనిక తిరుగుబాట్లు కొత్తేమీ కాదు. 1971లో పాకిస్థాన్ నుంచి స్వాతంత్ర్యం పొందిన నాటి నుంచి డజనుకు పైగా తిరుగుబాట్లు, కుట్రలు జరిగాయి. 1975 ఆగస్టులో దేశ జాతిపిత షేక్ ముజిబుర్ రెహ్మాన్‌ను ఆయన కుటుంబంతో సహా సైన్యం దారుణంగా హత్య చేసి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఆ తర్వాత దేశం ఏళ్లపాటు అస్థిరతలో మగ్గింది. లెఫ్టినెంట్ జనరల్ జియావుర్ రెహ్మాన్ అధికారంలోకి వచ్చి బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ)ని స్థాపించారు. కానీ 1981లో ఆయన కూడా సైనిక అధికారుల చేతిలో హత్యకు గురయ్యారు. అనంతరం 1982లో జనరల్ హుస్సేన్ మహమ్మద్ ఇర్షాద్ రక్తపాతరహిత తిరుగుబాటుతో అధికారాన్ని చేజిక్కించుకుని, 1990 వరకు నియంతలా పాలించారు. ప్రస్తుత పరిస్థితులపై సైనిక తిరుగుబాటు జరగవచ్చుంటూ వస్తున్న వార్తలను బంగ్లాదేశ్ సైన్యం ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (×ూ్రా=) విభాగం ఖండించింది. సైన్యం ఐక్యంగా, రాజ్యాంగబద్ధమైన విధులకు కట్టుబడి ఉందని స్పష్టం చేసింది. అయితే, ఇటీవల కాలంలో బంగ్లాదేశ్‌లో పాకిస్థాన్, ముఖ్యంగా దాని గూఢచార సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు పెరిగాయన్న నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. కొద్ది నెలల క్రితం ఐఎస్ఐ కమాండర్ ఒకరు ఢాకాలో పర్యటించడం ఈ అనుమానాలకు తావిస్తోంది. బంగ్లాదేశ్‌ను మరింత అస్థిరపరిచేందుకు ఇస్లామాబాద్ ప్రయత్నించే అవకాశాన్ని తోసిపుచ్చలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య, బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ జనరల్ వకార్-ఉజ్-జమాన్ ఇటీవలే భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదికి ఫోన్ చేసి మాట్లాడారు. బంగ్లాదేశ్‌లోని భారత ఆస్తులన్నింటికీ పూర్తి భద్రత కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీ ప్రస్తుతానికి కొంత ఉపశమనం కలిగించినా, యూనస్ ప్రభుత్వం శాంతిభద్రతలను అదుపులోకి తేలేకపోతే సైన్యం జోక్యం అనివార్యమనే భయాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి

## వైకుంఠ ద్వార దర్శనాలపై వదంతులు నమ్మొద్దు

తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను భక్తులు నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. దర్శనాల షెడ్యూల్‌పై ఆయన స్పష్టతనిస్తూ, భక్తులు ఎలాంటి అపోహలకు గురికావొద్దని కోరారు. డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో ఈ-డిప్ టోకెన్లు ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆ మూడు రోజుల్లో టోకెన్లు లేని వారికి దర్శనం ఉండదని, అయితే జనవరి 2 నుంచి 8 వరకు సర్వదర్శనం క్యూలైన్ల ద్వారా దర్శించుకోవచ్చని తెలిపారు.

టోకెన్లు లేని భక్తులు తిరుమలకు రావొద్దని చెప్పే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చిచెప్పారు. దర్శనం లేనప్పటికీ, తిరుమల క్షేత్రానికి వచ్చే భక్తులను ఎవరూ అడ్డుకోరని భరోసా ఇచ్చారు. నకిలీ దర్శనం టికెట్ల అమ్మకాల వంటి ఘటనల నేపథ్యంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, భక్తుల రద్దీని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు వివరించారు. మంత్రుల సబ్ కమిటీ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భక్తులందరూ టీటీడీ సూచనలు పాటిస్తూ సంయమనంతో వ్యవహరించి, ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకోవాలని ఆయన కోరారు.

## కూటమి చెప్పేవన్నీ అబద్ధాలేనని ఆర్బీఐ డేటా చెబుతోంది

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తమ ఐదేళ్ల పాలనలో (2019-24) పారిశ్రామిక రంగంలో రాష్ట్ర పనితీరుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన గణాంకాలతో, కూటమి నేతల అబద్ధాలు బట్టబయలయ్యాయని తెలిపారు.

'ఎక్స్' వేదికగా స్పందించిన జగన్, వైసీపీ ప్రభుత్వం 'బ్రాండ్ ఏపీ'ని నాశనం చేసిందని, పెట్టుబడిదారులను తరిమేసిందని టీడీపీ-జనసేన నిరంతరం ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఆరోపణల్లో కొంచెమైనా నిజం ఉండి ఉంటే పారిశ్రామిక రంగంలో ఏపీ పనితీరు దారుణంగా ఉండేదని, కానీ వాస్తవాలు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఆర్బీఐ లెక్కల ప్రకారం 2019-24 మధ్య తయారీ రంగంలో స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలో ప్రథమ స్థానంలో, దేశంలో ఐదో స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. అలాగే, పారిశ్రామిక వృద్ధిలో కూడా దక్షిణాన మొదటి స్థానంలో, దేశవ్యాప్తంగా 8వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. "ఇది బ్రాండ్ ఏపీని నాశనం చేయడమా? లేక పరివర్తనాత్మక నాయకత్వంతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమా?" అని జగన్ ప్రశ్నించారు.

**పవన్ రౌడీ భాష మాట్లాడుతున్నారు: అంబటి రాంబాబు**

ఇదిలా ఉండగా, వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ ప్రసంగాలు దూకుడుగా, గందరగోళంగా ఉంటున్నాయని, ఆయన మాటలు ఆయనకే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పవన్ రౌడీ భాష మాట్లాడటం తగదని హితవు పలికారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ స్కామ్‌పై భయంతోనే పవన్ తమ పార్టీపై విమర్శలు చేస్తున్నారని అంబటి ఆరోపించారు. చంద్రబాబు ఈ కాలేజీలను తన అనుచరులకు కట్టబెట్టాలని చూస్తున్నారని, ఈ వ్యవహారంలో పవన్‌కు కూడా వాటా ఉందేమోనన్న అనుమానం కలుగుతోందని ఆయన అన్నారు.

## ఏపీలో క్వాంటం కోర్సులు... ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ

రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. రాష్ట్ర యువతకు భవిష్యత్ సాంకేతికతలో నైపుణ్యాలు అందించేందుకు క్వాంటం టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి కోర్సులను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఇందులో భాగంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించేలా దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయంలో ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఐటీ మద్రాస్ ప్రతినిధులు.. తెలుగు, ఇంగ్లిష్, హిందీ భాషల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రతిపాదనలను సీఎంకు వివరించారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు దశల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు తమ యాక్షన్ ప్లాన్‌ను సమర్పించారు. ఈ ప్రతిపాదనలను సమీక్షించిన ముఖ్యమంత్రి, రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి క్వాంటం టెక్నాలజీపై అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. "ప్రైవేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా ఆధునిక టెక్నాలజీ అందుబాటులో ఉండాలి. ముఖ్యంగా 7, 8, 9 తరగతుల విద్యార్థులకు క్వాంటం టెక్నాలజీపై అవగాహన కల్పించాలి. ఇందుకోసం అవసరమైన కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి" అని సూచించారు.

ఈ లక్ష్య సాధన కోసం ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. 2026 జనవరి నెలాఖరు నాటికి క్వాంటం టెక్నాలజీలో నైపుణ్యాలు అందించేలా పాఠ్యాంశాలను సిద్ధం చేయాలన్నారు. సుమారు 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులకు ఈ నూతన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్‌హాన్స్డ్ లెర్నింగ్' (చీూజు్) వేదికను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. విద్యార్థుల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు 2026 జనవరి నెలాఖరులో 'స్టూడెంట్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్' నిర్వహించాలని సీఎం నిర్ణయించారు. ఈ సదస్సులో విద్యార్థులు తమ ఇన్నోవేషన్లను ప్రదర్శించే అవకాశం కల్పించనున్నారు. ఇదే సమావేశంలో రాష్ట్రంలో ట్రూ 5జీ సేవల విస్తరణపై బీఎస్ఎన్ఎల్ అధికారులతో కూడా సీఎం సమీక్షించారు. ఈ భేటీలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీ లాయర్లకు గుడ్ న్యూస్.. రూ.5.60 కోట్ల సంక్షేమ సాయం మంజూరు

- మొదటి పేజి తరువాయి

సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుని, మొత్తం రూ.5.60 కోట్లకు పైగా నిధులను న్యాయవాదులు మరియు వారి కుటుంబాలకు మంజూరు చేసింది. ఈ సమావేశంలో హైకోర్టు, ఏపీ న్యాయశాఖ ప్రతినిధులతో పాటు ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథరెడ్డి, సభ్యులు ముప్పాళ్ల సుబ్బారావు, పి. నరసింగరావు పాల్గొన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఒక్కొక్కటిగా పరిశీలించి, ఆమోదం తెలిపారు. మరణానంతర ప్రయోజనాల కింద 54 మంది న్యాయవాదుల కుటుంబాలకు రూ.3.51 కోట్లను మంజూరు చేశారు. అలాగే, తీవ్రమైన అనారోగ్యంతో చికిత్స పొందిన 137 మంది న్యాయవాదులకు వైద్య ఖర్చుల కోసం రూ.1.90 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించనున్నారు. పదవీ విరమణ ప్రయోజనాల కింద ఏడుగురు న్యాయవాదులకు రూ.19.20 లక్షలు మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని కలిపి మొత్తం రూ.5,60,80,000 నిధులు న్యాయవాదులు మరియు వారి కుటుంబాలకు అందనున్నాయి.

ఈ ఆర్థిక సహాయం న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను కొంతవరకు తగ్గిస్తుందని, వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని సంక్షేమ కమిటీ పేర్కొంది. మంజూరైన నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం, బార్ కౌన్సిల్ తీసుకుంటున్న ఈ చర్యలు అభినందనీయమని పలువురు లాయర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఐటీ విప్లవం తర్వాత క్వాంటం విప్లవం.. దానికి ఏపీనే నాయకత్వం

- మొదటి పేజి తరువాయి

**ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్**

ఏపీ అభివృద్ధి ప్రణాళికలను వివరించిన సీఎం, అమరావతిని నాలెడ్జ్ ఎకానమీ, క్వాంటం వ్యాలీగా, తిరుపతిని స్పేస్ సిటీగా, విశాఖను డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. వచ్చే రెండేళ్లలో అమరావతిలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి ప్రారంభిస్తామని, లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం యువత ఆసక్తికి నిదర్శనమన్నారు.

## శ్రీహరికోటలో బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం

కొత్త తరం అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్-6ను మోసుకెళ్లే ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ ప్రయోగానికి 24 గంటల కౌంట్‌డౌన్ మంగళవారం శ్రీహరికోటలో ప్రారంభమైనట్లు ఇస్రో ప్రకటించింది. బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైందని, రేపు ఉదయం 8.54 గంటలకు రాకెట్ నింగిలోకి ఎగరనున్నట్లు వెల్లడించింది. ఈ ఉపగ్రహం బరువు సుమారు 6,100 కిలోలు ఉంటుంది. స్పేస్‌పోర్ట్‌లోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ఎల్‌వీఎం3-ఎం6 వ్యోమనౌకను ప్రయోగించనున్నట్లు ఇస్రో అధికారులు తెలిపారు. అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రయోగాన్ని నిర్వహిస్తోంది. శాటిలైట్ ద్వారా నేరుగా మొబైల్ కనెక్టివిటీ కోసం ఉద్దేశించిన ప్రాజెక్టు ఈ బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్నా, ఏ సమయంలోనైనా నేరుగా 4జీ, 5జీ వాయిస్, వీడియో కాల్స్, మెసేజ్‌లు, వీడియో ప్రసారాలు చేసేందుకు వీలుగా ఈ ప్రయోగం చేపట్టారు. వాణిజ్య, ప్రభుత్వ అప్లికేషన్లకు సపోర్ట్ చేసేలా దీనిని రూపొందించారు.

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

- మొదటి పేజి తరువాయి

కమిటీ సభ్యులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. లొంగిపోయిన మవోయిస్టులు పోలీసులకు ఆయుధాలను అప్పగించారు. వీటిలో ఒక ఏకే-47, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, మూడు 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు, అలాగే 14 ల్యాండ్‌మైన్‌లు ఉన్నాయి. పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ 22 మంది మావోయిస్టులపై మొత్తం రూ.2.18 కోట్ల రివార్డు ఉంది. తాజా లొంగుబాటు ఏఓబీ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలకు భారీ ఎదురుదెబ్బ అని పోలీసు అధికారులు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించిన నేపథ్యంలో భద్రతా బలగాలు ఆపరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్ట వంటి ప్రత్యేక దాడులను ముమ్మరం చేశాయి. ఈ ఆపరేషన్లలో పలువురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో హతం కాగా, పెద్ద సంఖ్యలో మావోలు పోలీసుల ముందు లొంగిపోతున్నారు.

## నటుడు శివాజీకి మహిళా కమిషన్ నోటీసులు

ప్రముఖ నటుడు శివాజీ మహిళల వస్త్రధారణపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన తెలంగాణ మహిళా కమిషన్ ఆయనకు నోటీసులు జారీ చేసింది. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన 'దండోరా' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ ఈ వ్యాఖ్యలు చేశారు. "చీర కట్టుకుంటేనే అందం కానీ, సామాన్లు కనబడేలా బట్టలు వేసుకోవడం కాదు. అలాంటి వాళ్లను చూస్తే దరిద్రపు .. అని తిట్టాలనిపిస్తుంది... పైకి ఎవరూ అనకపోయినా లోపల మాత్రం తిట్టుకుంటారు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మాటలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విషయంపై తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద స్పందించారు. శివాజీ వ్యాఖ్యలను తమ లీగల్ టీమ్ పరిశీలించిందని, ఆయనపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. సినిమా వేడుకల్లో మాట్లాడేటప్పుడు నటులు జాగ్రత్తగా ఉండాలని, మహిళలను అవమానించేలా మాట్లాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శివాజీ వ్యాఖ్యలపై గాయని చిన్మయి శ్రీపాద సహా పలువురు సెలబ్రిటీలు, నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళల దుస్తుల ఎంపికపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వారి స్వేచ్ఛను హరించడమేనని, ఇది తిరోగమన ధోరణిని సూచిస్తుందని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో పెద్ద చర్చకు దారితీశాయి. మహిళా కమిషన్ నోటీసుల నేపథ్యంలో శివాజీ ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

# రెండు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను నీతికి,నిజాతికి నిలువెత్తు నిదర్శనం ముద్రగడ.



-మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్.

**కిర్లంపూడి,పెన్ పవర్,డిసెంబర్ 23**: రెండు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ముద్రగడ అని ఆయన ఎప్పుడూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మాజీ మంత్రి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభంను, గుడివాడ అమర్నాథ్ పలువురు విశాఖ జిల్లా వైసిపి నాయకులతో తరలివచ్చి మంగళవారం సాయంత్రం కిర్లంపూడి ముద్రగడ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముద్రగడ ఇంటికి చేరుకున్న గుడివాడ అమర్నాథ్ బృందానికి ముద్రగడతో పాటు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముద్రగడ ఆరోగ్య పరిస్థితులను గుడివాడ అమర్నాథ్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ముద్రగడ కుటుంబంతో మా కుటుంబానికి ఎంతో సాన్నిహిత్య సంబంధం ఉందన్నారు. మా తాత గుడివాడ అప్పన్న, మా తండ్రి గుడివాడ గుర్నాథరావు ముద్రగడతో కలిసి శాసనసభ్యులుగా పని చేశారన్నారు. రెండు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ముద్రగడ అన్నారు. రాష్ట్ర ప్రజలకు,మాలాంటి చాలా మంది నాయకులకు ఆదర్శంగా ఉండే ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. ముద్రగడను ఆదర్శంగా తీసుకుని ఆయన సలహాలు సూచనలతో పాటించి రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు, ఆయన వెంట గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి,తుని నియోజకవర్గం పరిశీలకులు వాసిరెడ్డి జమీల్ పలువురు ముద్రగడ అభిమానులు ఉన్నారు.

# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# కూటమి హయాంలోనే అభివృద్ధి. ఎంపీ పురందరేశ్వరి

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 23.**కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంఅభివృద్ధి చెందుతున్నదని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి అన్నారు. మంగళవారం ఆమె గోపాలపురం నియోజకవర్గంలో ద్వారకాతిరుమలలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆమె వెంట తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి, స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు ఉన్నారు. వీరంతా స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వీరికి స్వాగతం పలికి వేదమంత్రాల ఉచ్చరణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో లక్షలాది రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎంపీ పురందరేశ్వరి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శూన్యం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాయి అన్నారు. కూటమి ప్రభుత్వంలో హయాంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారని కొనియాడారు. ఇటీవల జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది వాహనదారులు మృతి



చెందుతున్నారన్న విషయాన్ని కేంద్రమంత్రి గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాన్ని చూపించాలని కోరారు అన్నారు. తాను నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషాన్ని కలిగిస్తుంది అన్నారు. ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ ఎంపీ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బిజెపి, టిడిపి, జనసేన పార్టీలోకి చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదంలో కాలు కోల్పోయిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత.

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 23;**ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి తన కాలును కోల్పోయిన వ్యక్తికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు, డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు పదివేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రావులపాలెం ప్రాంతానికి చెందిన కొముజు మురళీకృష్ణ (26) అనే యువకుడు ప్రోక్లైన్ ఆపరేటర్ గా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనాన్ని సాగించేవాడు.అయితే ఇటీవల ఒక ప్రమాదం జరగడంతో అతని కుడి కాలను డాక్టర్లు పూర్తిగా తొలగించవలసి వచ్చింది. ఇంటికి పెద్దదిగా ఉండి కుటుంబాన్ని పోషించే యువకుడు మంచాన్ని పడడంతో అతని తల్లిదండ్రులు కొముజు శ్రీనివాస్ సుశీల దిక్కుతోచని స్థితిలో వైద్య ఖర్చులు లేని విధంగా కుటుంబం భారంగా మారింది.ఈ విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు వెంటనే స్పందించి ఆ యువకుడు పరిస్థితి చూసి చలించిపోయి



ఆ కుటుంబానికి పదివేల రూపాయలను మంగళవారం అయన స్వగృహం వద్ద యువకుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు చేసిన ఆర్థిక సహాయానికి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెదురు నగరం జీవీకే ఓహెచ్ పాఠశాల విద్యార్థి మృతి...

**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్, 23** : అడ్డతీగల మండలం వెదురు నగరం జీవీకే ఓహెచ్ పాఠశాల విద్యార్థి మూడవ తరగతి చదువుతున్న బచ్చల. సాయి కుమార్ రెడ్డి (8) సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడ్డాడని గిరిజన సంఘాల ఆరోపిస్తున్నాయి. ఈ విషయంపై చరవాణితో ప్రధానోపాధ్యాయుని వివరణ కోరగా, అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థిని గత ఆదివారం దుప్పులపాలెం ఆసుపత్రికి తీసుకెళ్లామని, విద్యార్థులు తల్లిదండ్రులకు సమాచారం అందించామని,వారు వచ్చి తాము చెప్పిన వినకుండా విద్యార్థిని ఇంటికి తీసుకెళ్లారని ప్రధానోపాధ్యాయులు వివరణ ఇచ్చారు. వసతి గృహములో ఉంటున్న విద్యార్థులకు అనారోగ్య కారణాలు ఉన్నప్పుడు వసతి గృహం వారే వైద్యం చేయించాలని నిబంధన ఉన్నప్పటికీ, ఈ నిబంధనలను యాజమాన్యం పాటించలేదని పలువురు ఆరోపిస్తున్నారు. సాయి కృష్ణారెడ్డి మృతితో మునసల పాలెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి,ఏది ఏమైనప్పటికీ విద్యార్థి మృతికి



కారణాలను లోతైన దర్యాప్తు చేయాలని గిరిజన సంఘాల ఆరోపిస్తున్నాయి.

# కామన ప్రభాకరరావు ఆద్వర్యంలో.రైతు దినోత్సవం.




**మండపేట. పెన్ పవర్.డిసెంబర్ 23:**మండపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు ఆద్వర్యంలో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురు రైతు ప్రతినిధులను సత్కరించారు. పిల్లి అప్పన్న, వాసిరెడ్డి బాబురావు, పర్వతిన వీర వెంకట సత్యనారాయణ చౌదరి, చిట్టూరి శ్రీను లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ ఈ దేశంలో 80 శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగంలో ఆధార పడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతినిత్యం ప్రజల కోసం స్వార్థం లేకుండా పంటలు పండించి ప్రజలకు అందజేసే ఏకైక వ్యక్తి ఒక్క రైతు మాత్రమేనని కొనియాడారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా నష్టపోతున్నాడని వాపోయారు. దళారీలు, వ్యాపార వర్గాలు నిర్ణయించిన రేట్లుకు అమ్మోవలసిన పరిస్థితి ఉన్నదని ఆరోపించారు. రైతు కు సంబంధించిన ఎరువులు, విత్తనాలు, ఇన్పుట్ సబ్సిడీలు ఇవ్వడం లేదన ప్రభుత్వాలు తక్షణం వారికి ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యం వల్ల అనేక మంది రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ భూములు అమ్ముకొని పట్టణాలకు వలసలు పోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు కట్టలేక , దళారీలు, వ్యాపార సంస్థలు దగ్గర తీసుకొని ఉన్న అప్పులు తీర్చలేక ఆత్మ హత్యలు చేసుకొని కుటుంబ సభ్యులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం లోని గత కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధాని గా ఈ దేశంలోని రైతు రుణాలు 72 వేల కోట్లు మాఫీ చేసి రైతులకు రుణవిముక్తి కలిగించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఒక పారిశ్రామిక వేత్త కు వేల కోట్ల రూపాయలు మాఫీ చేసిన నేటి ప్రభుత్వాలు, రైతుల పట్ల ఉదాసీన వైఖరినీ అవలంబిస్తూ రైతులను తీవ్రంగా మోసగుస్తున్నాయని విమర్శించారు. తక్షణం రైతుల అప్పులను మాఫీ చేసి రైతుకు అండగానిలచిన నాడే ప్రభుత్వంలు ఇచ్చిన నిజమైన సహాయం అని పేర్కొన్నారు. అనంతరం రైతులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాడిశెట్టి సత్యనారాయణ, రైతు ప్రతినిధులు గంద్రోతుల రామచంద్ర రావు, మాదాసు సత్తిబాబు, అలమండ సూరిబాబు, గోమాడ శ్రీను,వెంకటేశ్ , కాకి సూరిబాబు , పెద్దిరెడ్డి మురళీ, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తున్న ఎమ్మెల్యే పంతం నానాజీ




**కాకినాడ రూరల్ పెన్ పవర్, డిసెంబర్ 23:**కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో వీధి దీపాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను జనసేన నాయకులు రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి చర్యలు చేపట్టి, తురంగేశ్వర నగర్ రహదారిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వీధి దీపాలకు కొత్త వైర్లు,స్పైనల్‌తో పాటు కంట్రోల్ స్విచ్ ఏర్పాటు చేశారు.అలాగే అల్లూరి సీతారామరాజు కాలనీ,సత్య దుర్గా నగర్ కాలనీల్లో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించారు. జనసేన నాయకులు సమస్యను తెలియజేసిన వెంటనే ప్రజల కష్టాలపై స్పందించి వెంటనే పరిష్కారం చూపిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్. నాగఫణి బాబు,లైన్‌మన్ వెంకట కుమార్,ఎలక్ట్రీషియన్ సూరిబాబు, జనసేన నాయకులు మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము,శాండీ, బొందల చిన్న తదితరులు పాల్గొన్నారు.

# కోటిపల్లి ఏటిగట్టు వద్ద గంజాయి రవాణాపై పోలీసులు మెరుపు దాడి.

ఇద్దరు యువకుల అరెస్ట్.

**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్ 23:** పామర్రు పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. సోమేంద్రకు అందిన విశ్వసనీయ సమాచారంతో కోటిపల్లి ఏటిగట్టు వద్ద గంజాయి రవాణాపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు.ఎస్ఐ సోమేంద్ర తమ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకోగా,స్కూటీపై ఉన్న ఇద్దరు యువకులు పోలీసులను చూసి పరారయ్యేందుకు ప్రయత్నించారు.వెంటనే వారిని వెంటాడి పట్టుకున్న పోలీసులు తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఇద్దరి వద్ద కలిపి మొత్తం 180 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.కే.గంగవరం మండలం బ్రహ్మపురి గ్రామానికి చెందిన మేడా కుమార్ స్వామి వద్ద నుంచి 50 గ్రాముల గంజాయితో పాటు ఒక మోటార్ సైకిల్‌ను, అలాగే యానం సావిత్రి నగర్‌కు చెందిన మల్లాడి వెంకట కార్తీక్ వద్ద నుంచి 130 గ్రాముల గంజాయి మరియు రూ.2,500 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి అమలాపురం ఎస్పీ రాహుల్ మీనా, రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్, సీఐ వెంకట్




నారాయణ ఆదేశాల మేరకు నిందితులిద్దరిపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేసి కస్టడీకి పంపించినట్లు ఎస్ఐ సోమేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ సోమేంద్ర మాట్లాడుతూ,యువత అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎలాంటి సహనం ఉండదని,గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణా లేదా వినియోగంలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుని చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# పలు కొత్త నేర చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 23:** పలు కొత్త నేర చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్,వై ఆర్ కె శ్రీనివాస్ కిర్లంపూడి ఎస్సై,జి సతీష్ అన్నారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు కొత్త నేర చట్టాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

జగ్గంపేట సర్కిల్ పరిధిలోనీ కిర్లంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో భారత న్యాయ వ్యవస్థలో మూడు కొత్త నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరికత సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అదినీయం మీద అవగాహన కల్పించారు.కొత్త చట్టంలో జీరో ఎఫ్ ఐ ఆర్ ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు,ఎస్ఎంఎస్ పద్ధతుల సమన్లు జారీ చేసే అవకాశం ఉంటుందన్నారు.

పెద్ద నేరాలకు సంబంధించిన క్రైమ్ సీన్ లను తప్పని సరి వీడియోల్లో చిత్రీకరణ చేయడం,మహిళలు ,పిల్లలపై నేరాల మీద ప్రత్యేక నిబంధనలు,అదే విధంగా పెళ్లి చేసుకుంటానని తప్పుడు హామీలతో సంబంధాలు పట్టుకుని మహిళలను విడిచిపెట్టిన కేసుల్లో కొత్త నిబంధన, ఆన్లైన్లో ఎఫ్ఐఆర్లు ,డిజిటల్ సాక్ష్యాలు ఆమోదం, మహిళలు, పిల్లలు నేరాలు ప్రత్యేక నిబంధనలు ,ఫేక్ న్యూస్ వంటి కొత్త నేరాల నిర్వచనాలతోపాటు

నేర విచారణ వేగవంతం చేయటం ,తక్కువ శిక్ష కు కమ్యూనిటీ సర్వీస్ వంటి అనేక కొత్త విషయాలను పొందుపరచడం జరిగిందని సి ఐ, వై.ఆర్.

కె శ్రీనివాస్, ఎస్ ఐ, జి సతీష్ తెలిపారు.

# ఘనంగా టీడీపీ యువ నాయకులు రవిరామ్ కిరణ్ జన్మదిన వేడుకలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 23**: రాజకీయ కుటుంబం నుండి వచ్చినప్పటికీ సామాజిక సేవలు చేయడమే తనకు ముఖ్యమని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు టీడీపీ వైద్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్ స్పష్టం చేశారు. రూరల్ నియోజకవర్గం క్యాడర్ ఆధ్వర్యంలో గోరంట్ల రవిరామ్ జన్మదిన వేడుకలు హుక్కుంపేట హాస్పిటల్ వద్ద మంగళవారం ఘనంగా జరిగాయి. ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించగా అనంతరం గోరంట్ల రవిరామ్ కిరణ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన గోరంట్ల శాంతారామ్ ఫౌండేషన్, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించి సుమారు 100 మందికి పైగా రక్తధానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా రవిరామ్ కిరణ్ మీడియా సమావేశం లో మాట్లాడుతూ, తన తండ్రి పేరు నిలబెట్టాలని ఆకాంక్షతో గోరంట్ల శాంతారామ్ ఫౌండేషన్ స్థాపించి ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు వైద్య , రక్తదానం శిబిరాలు చేసి గిరిజనులకు, పేదలకు వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. తమ తండ్రి ఆశయంతో, పెదనాన్న రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి సేవ స్ఫూర్తితో గోరంట్ల శాంతారావు ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సమస్యలతో చదువుకి దూరమవుతున్న విద్యార్థులకు స్కూల్ ఫీజులు, క్రీడాకారులకు,చిరు వ్యాపారులకు,వృద్ధులకు, ఎంతో మందికి ఫౌండేషన్ సేవలు కొనసాగిస్తు న్నామన్నారు . ఇద్దరు వృద్ధులకు తోపుడు బండ్లు , గొడుగులను రూరల్ మండల అధ్యక్షులు మత్సెటీ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో రవిరామ్ కిరణ్ అందించారు . అనంతరం గోదావరి గట్టు వద్ద గౌతమీ జీవకారుణ్య సంఘం నందు పంతం వీర నరేష్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం లో చిన్నారులతో కలిసి భోజనం చేశారు. . పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి , రూడా చైర్మన్ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి , టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ,
ఈ వేడుకలు లో నగర ప్రముఖులు, టీడీపీ నాయకులు. మహిళాలు, కార్యకర్తలు, అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాక్షన్, పౌరాణికం కలగలిసి విభిన్న చిత్రం వానర జనవరి1 విడుదల

* ఈ చిత్రంతో హీరో అవినాష్ తొలి పరిచయం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 23**:సన్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మించిన యాక్షన్, పౌరాణికం కలగలిసిన " వానర" చిత్రం జనవరి1 విడుదల అవుతున్న సందర్భంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకులు థియేటర్లలో చూసి ఆనందించాలని, ఆదరించాలని చిత్రం హీరో తిరువీదుల అవినాష్ విజ్ఞప్తి చేశారు. ఈ చిత్రంతో సినీ రంగానికి తొలి పరిచయం అవుతున్న అవినాష్, ఈ నగరానికి ఏమైంది చిత్రం ఫేమ్ సిమ్రాన్ చౌదరి హీరోయిన్ గా నటించారు. ఈ సందర్భంగా చిత్రం ప్రమోషన్ లో భాగంగా రాజమండ్రి వచ్చిన సందర్భంగా హెూటల్ షెల్టన్ లో హీరో, హీరోయిన్లు మీడియా తో హీరో అవినాష్ మాట్లాడుతూ, తన తండ్రి పోలీసు అధికారి అయినప్పటికీ, చిన్నతనం నుంచి ఆయన నుంచి సినిమాలపై ప్రభావం ఎక్కువగా ఉండటం వల్ల నటుడుగా ఎదగాలని ఆకాంక్ష మొదలైందన్నారు. ఎంబీఏ వరకు చదువుకున్న తాను, పది సంవత్సరాలపాటు ఉద్యోగం చేశానన్నారు. సినిమా నిర్మించాలని మూడు సంవత్సరాలుగా పలు కథలు పరిశీలించగా చివరకు వానర టైటిల్ కథ నచ్చిందన్నారు. పురాణ కాలం నాటి రావణాసురుడు, భూమిపై గ్రామీణ వాతావరణం లో వానర రూపంలో ఉన్న కుర్రాడు బైకు ను ఎత్తుకుపోవడంతో వారిద్దరి మధ్య జరిగే యుద్ధమే ఈ చిత్ర కథాంశం అన్నారు. ఈ చిత్రంలో నటించడంతోపాటు పరిస్థితుల ప్రభావం వల్ల చిత్రానికి తానే డైరెక్టర్ గా వ్యవహరించినట్లు తెలిపారు. హైదరాబాద్ ,విజయవాడ తదితర ప్రాంతాల్లో చిత్రం ట్రైలర్ల లు ప్రజల నుంచి , ముఖ్యంగా యువత నుంచి స్పందన బాగుందన్నారు. సినిమాకు తన స్నేహితులైన ఆలపాటి రాజా, అమిత్ రెడ్డి లు నిర్మాతలుగా ఉన్నారన్నారు. తనను ప్రేమించే సిటీ అమ్మాయిగా సిటీ అమ్మాయిగా సిమ్రాన్ చౌదరి సహజంగా నటించిదన్నారు. హీరోయిన్ సిమ్రాన్ చౌదరి మాట్లాడుతూ,
ఈ నగరానికి ఏమైంది చిత్రం ద్వారా సినీ రంగ ప్రవేశం చేశానని, ఇది మూడవ చిత్రం అన్నారు. ఈ చిత్రంలో తాను హాస్యం తో సెంటిమెంటు కూడిన పాత్ర పోషించానని అన్నారు.

# జగ్గంపేటలో జాతీయ వినియోగదారుల దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 23:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో వాణిజ్య విభాగం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడలోని ప్రతిష్టాత్మకమైన పీ.ఆర్. కళాశాల (ఏ) వాణిజ్య విభాగాధిపతి లెఫ్టినెంట్ డాక్టర్ జె.పాండు రంగారావు హాజరయ్యారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వినియోగదారుల అవగాహన సమాజ అభివృద్ధికి మూలాధారం అని, యువత మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతాయుతమైన వినియోగదారులుగా మారాలని తెలియజేశారు. ముఖ్య అతిథి లెఫ్టినెంట్ డాక్టర్ జె.పాండు రంగారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిత్యజీవితంలో వినియోగదారుల హక్కుల ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు. ప్రతి వ్యక్తి రోజూ వినియోగించే వస్తువులు, సేవల విషయంలో వినియోగదారుడికి ఉన్న హక్కులు, బాధ్యతలు నాణ్యత ప్రమాణాలు, బిల్లుల ప్రాముఖ్యత వంటి అంశాలను ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. బాలరాజు, ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.వి. సత్యనారాయణ, ఆద్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాపయ్య కాలనీని పరిశీలించిన ఎన్విరాన్ మెంట్ అధికారులు.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 23:**ఆలమూరు పాపయ్య కాలనీని మంగళవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎమ్. బి.ఎస్.శంకర్రావు, ఏఈ శ్రీ ఫణీత మంగళవారం పరిశీలించారు. రైస్ మిల్లుల కాలుష్యంతో నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నామని, శ్వాసకోశ వ్యాధులు,చర్మ వ్యాధులతో బాధపడుతున్నామని కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదుపై పరిశీలనకు వారు వచ్చారు. కాలనీ వాసులతో మాట్లాడి వారి ఇబ్బందులన్నీ తెలుసుకున్నారు. పలు గృహాలకు వెళ్లి కాలుష్యం వల్ల వెలువెత్తిన దుమ్ము, ధూగరలను పరిశీలించారు.శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్న మహిళలు తమ ఆవేదనను వారి వద్ద వ్యక్తం చేశారు. కొందరు చర్మ వ్యాధులతో బాధపడుతున్న తీరును సైతం వివరించారు. తమకు న్యాయం చేయాలని కాలనీవాసులు అధికారులను కోరారు. మొత్తం అన్ని అంశాలు పరిశీలించామని, ఉన్నతాధికారులకు నివేదిస్తామని అధికారులు తెలిపారు.

# డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 23**: జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే ఆయన్ను తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, మరిసే రామకృష్ణ, కురుమల్ల నాగేశ్వరావు, మేడిబోయిన గంగా, సత్తి సోమరాజు, అంకం ఓంకృష్ణ, నాగరాజు, రామకుర్తి శ్రీమన్నారాయణ, డ్రిల్ మాస్టారు, చల్లా రాజ్యలక్ష్మి, మణి, అడబాల వీరబాబు, ఎర్ర సాయి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ లో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 23**:నగరపాలక సంస్థ కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో కమిషనర్ రాహుల్ మీనా ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా వుందని అన్నారు. మంచి చేయడం, ప్రేమ, దయ, క్షమాగుణం బైబిల్ ద్వారా ఏసుక్రీస్తు చెప్పారని ఈ క్రిస్మస్ పండుగ అందరిలోను వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత ప్రభువు యేసుకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పలువురు ఉద్యోగులు క్రీస్తు వాక్యములు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజవల్లి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, ఈఈలు మదర్సా అలీ, మాధవి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధర్మరాజు




**పెన్ పవర్ ఉంగుటూరు నవంబర్ 23**
ఆపత్కాల సమయంలో బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ఎంతో ఉపయోగపడుతుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మంగళవారం నారాయణపురం లోని తన క్యాంపు కార్యాలయంలో 21 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.24 లక్షల 65 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ఎన్ఓసీలను కూడా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉంగుటూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 473 మంది లబ్ధిదారులకు రూ.3 కోట్ల 97 లక్షల 31 వేల సీఎంఆర్ఎఫ్ సహాయం అందించామని తెలిపారు.

ఆయా గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఈ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కావాలంటే దీన్ని ఇంకా కుదించగా, లేదా శీర్షికను మరింత ఆకర్షణీయంగా మార్చి ఇస్తాను.

# రైతు సేవా కేంద్రాల ద్వారా 50 టన్నుల యూరియా పంపిణీ.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 23**: మండల పరిధిలోని గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల ద్వారా 50 టన్నుల యూరియాను రైతులకు మంగళవారం పంపిణీ చేశారు. మండలానికి చెందిన లింగంపర్తి స్టాక్ పాయింట్ నుండి లబ్ధిదారుల కార్డుల ద్వారా లింగంపర్తి రైతులకు 20 టన్నులు, భద్రవరం 10 టన్నులు, పేరవరం 10 టన్నులు, తిరుమాలి 10 టన్నులను ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమా లలో మండల వ్యవసాయ అధికారి ఎ.వి. రాజేష్ , లింగంపర్తి పిఎసిఎస్ అధ్యక్షుడు పెంటకోట మోహన్, పెంటకోటా శ్రీధర్,నూకతటి ఈశ్వరావు, వేమగిరి ధర్మరత్నం ,కర్రి సుబ్బారావు,దేగల సత్యనారాయణ ,వేమగిరి సత్యానందం ,కర్రి సూర్యప్రకాష్,కూనపురెడ్డి సుబ్బారావు,జిగటాపు సూరిబాబు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 31 వరకు ఆస్తి పన్ను చెల్లింపులకు గడువు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 23**:నగరపాలక సంస్థ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి రెండవ అర్థ సంవత్సరం ఇంటిపన్ను , ఖాళీ స్థల పన్నులను వడ్డీ లేకుండా చెల్లించుటకు ఈనెల 31 న ఆఖరు తేదీ అని కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని ట్రెజరీ విభాగంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు., మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4 గంటల సమయంలో పన్నులు చెల్లించాలన్నారు. నగర పౌరుల సౌకర్యార్థం పనివేళలు మార్చినట్లు వెల్లడించారు. ఈనెల 24 నుంచి ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రెజరీ విభాగంలో చెల్లించవచ్చని తెలియజేశారు. సమీప వార్డు సచివాలయములో పరిపాలనా కార్యదర్శి(అడ్మిన్ సెక్రటరీ) పన్ను చెల్లించవచ్చున్నారు. సక్రమంగా పన్నులు చెల్లించడం వల్ల మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య సేవలు, పౌర సేవలు మరింత మెరుగ్గా, సమర్థవంతంగా అందించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పన్ను చెల్లింపుదారులు తక్షణమే స్పందించి ఇంటి పన్ను, ఖాళీ స్థల పన్నులను ఈ నెలాఖరులోపు తప్పనిసరిగా చెల్లించవలసిందిగా కోరారు. ఆస్తి పన్ను బకాయిలతో పాటు కుళాయి ఛార్జీలు, మున్సిపల్ షాపుల అద్దెల బకాయిలు కూడా వెంటనే చెల్లించాలన్నారు. లేనియెడల ఇంటి అత్యవసర సర్వీసులు నిలుపుదల చేయడంతో పాటు చట్ట ప్రకారం ఆస్తి జప్తు చేసి బకాయిలు వసూలు చేయబడతాయని స్పష్టం చేశారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉంగుటూరులో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహణ



**పెన్ పవర్ ఉంగుటూరు నవంబర్ 23:**ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతదేశ మాజీ ప్రధానులు శ్రీ చౌదరి చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకుని రైతు దినోత్సవం, అలాగే మాజీ ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు గారి వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. రాజా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, చౌదరి చరణ్ సింగ్ గారు రైతుల సంక్షేమానికి జీవితాంతం అంకితమై రైతు బాంధవుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. అలాగే శ్రీ పి.వి. నరసింహారావు గారు చేపట్టిన ఆర్థిక సంస్కరణల వల్లే దేశం ఆధునిక భారతదేశంగా ఎదిగిందని ఆయన అన్నారు.
రైతు దినోత్సవం సందర్భంగా ఆదర్శ రైతు శ్రీ గద్దె రత్నాజీ గారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది శాలువాతో సన్మానించారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మాజీ ప్రధానులకు ఘన నివాళులు అర్పించారు.
కావాలంటే దీన్ని ఇంకా కుదించి, లేదా హెడింగ్ స్టైల్ మార్చి, లేదా ఫోటో క్యాప్షన్ కూడా రాసి ఇస్తాను.

# సత్య సాయి నగర్ లో హనుమాన్ చాలీసా పారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 23:**సత్యసాయినగర్ కు చెందిన పెదమల్లు శ్రీ నివాసవెర్రియ్య గుప్త స్వగృహంలో హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆంజనేయ స్వామికి శ్రీనివాసవెర్రియ్య గుప్త, శశికళ దంతులచే భజన మండలి గురువు చే భక్తిశ్రద్ధలతో సింధూరంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 41 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ స్వామివారి రక్షా బంధన తాళ్లు అందచేసారు.

## రైతుల సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా కిసాన్ దివస్.

* కృషి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 23.**కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా కిసాన్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, వలవల బాబ్జీ, అలాగే డా. వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీ ఉపకులపతి డా. కె. ధనుంజయ్ రావు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమాన్ని విస్తరణ సంచాలకులు డా. బి. గోవిందరాజులు ఆధ్వర్యం లో నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులతో ప్రత్యక్షంగా సంభాషించి, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, పంటల ఉత్పాదకత పెంపు, సమగ్ర వ్యవసాయ విధానం (ఐ ఎఫ్ ఎస్), పంటల రక్షణ చర్యలు పై అవగాహన కల్పించారు మరియు డా . పి.విజయలక్ష్మి, అధిపతి,కె వి కె , ప్రధానం గా రైతులకు అవగాహన కల్పించారు. ఈ బిల్లులోని ముఖ్య అంశాలు, గ్రామీణ ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, రైతు సంక్షేమం మరియు గ్రామాభివృద్ధికి అందించే అవకాశాలపై వివరించారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులు తమ సమస్యలను వెల్లడించగా, వాటికి శాస్త్రీయ పరిష్కారాలను సూచించారు. ఈ కార్యక్రమం రైతుల జ్ఞానవృద్ధికి మరియు వ్యవసాయ అభివృద్ధికి దోహదపడింది.ఈ సందర్భంగా విశిష్ట ప్రతిభ కనబరిచిన అభ్యుదయ రైతులను సన్మానించి ప్రోత్సహించారు.కార్యక్రమంలో భాగంగా రైతులకు ఉపయోగపడే సమాచారంతో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.
కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అధికారులు,విద్యార్థులు, కెవికె దత్తత గ్రామం నుంచి రైతులు, మహిళలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

## శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి మాస కళ్యాణం వైభవం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 23:**ర్యాలి గ్రామంలోని వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి దేవస్థానంలో సోమవారం శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.
ఈ కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు, ఖండవల్లి సీతారామాచార్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి బి. వెంకట రామమూర్తి పాల్గొన్నారు.
స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, కనులారా స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.
ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ, తదుపరి మాస కళ్యాణం జనవరి 20 (మంగళవారం) న నిర్వహించనున్నట్లు తెలిపారు.
వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీ ప్రయాణం, ఆరోగ్యం, వ్యాపారం వంటి కోరికల నెరవేర్చుకోసం భక్తులు స్వామివారి మాస కళ్యాణంలో పాల్గొనవచ్చని సూచించారు.
భక్తులు సంప్రదించవలసిన o91 99113 34733 నంబరును సంప్రదించి ఆన్‌లైన్ ద్వారా రూ.750/- రుసుము చెల్లించి పూజలో పాల్గొనవచ్చునని తెలిపారు. పాల్గొన్న భక్తులకు ప్రసాదం పోస్టు ద్వారా పంపబడుతుందని తెలిపారు

## ధర్మవరం స్వర్ణభారతి స్కూల్ విద్యార్థిని ప్రతిభ



**కొవ్వూరు, పెన్ పవర్, డిసెంబర్ 23:**విశ్వం ఎడ్యుటెక్ స్కిల్స్ డెవలప్మెంట్ వారు ఆదివారం తూర్పుగోదావరి జిల్లాలోని కాతేరులో శ్రీ సద్గురు స్కూల్లో నిర్వహించిన అబాకస్ జోనల్ లెవెల్ పోటీలో సీనియర్స్ విభాగంలో కొవ్వూరు మండలంలోని ధర్మవరం స్వర్ణ భారతి స్కూల్లో 7వ తరగతి విద్యార్థిని బాదరాల దీపిక లక్ష్మి ఫస్ట్ ర్యాంక్ సాధించింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినందుకు స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసి, సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ పి.రామకృష్ణ రాజు మాట్లాడుతూ ముందుగా దీపికను అభినందించి, మా స్కూల్ విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా మా స్కూల్ విద్యార్థులకు భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఇప్పటినుంచే క్రమశిక్షణతో కూడిన అందిస్తున్నామని తెలిపారు.

# నాగరాజా ఆటో ఫైనాన్స్ 20వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

* క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా వాహనాలపై ప్రత్యేక ఆఫర్లు



**చింతూరు, పెన్ పవర్ డిసెంబర్ 22 :**నాగరాజా ఆటో ఫైనాన్స్ సంస్థ 20వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సంస్థ అధినేత మంగరాజు మాట్లాడుతూ, చిన్న స్థాయిలో రాజమండ్రిలో ప్రారంభమైన నాగరాజా ఆటో ఫైనాన్స్ ప్రయాణం నేడు విశాఖపట్నం, కాకినాడ, అమలాపురం, తుని, జగ్గంపేట, ఏలేశ్వరం, చింతూరు తదితర ప్రాంతాలకు విస్తరించడం గర్వకారణమని తెలిపారు.
ఒక సంస్థ ఇన్ని సంవత్సరాలు స్థిరంగా కొనసాగాలంటే వ్యాపార నైతిక విలువలు (ఎథిక్స్) ఎంతో ముఖ్యమని, గత 12, 13 సంవత్సరాలుగా ఉద్యోగులు, సిబ్బంది, భాగస్వాముల సహకారంతోనే ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. డబ్బుకే పరిమితం కాకుండా పరస్పర నమ్మకం, సహకారంతో వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో నాగరాజా ఆటో ఫైనాన్స్ అధినేత మంగరాజు, సుజన ఫైనాన్స్ అధినేత వీరరాజు, కంపెనీ లైన్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్, అడ్మిన్ విభాగం, లీగల్ టీం, ఫైనాన్స్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
ఇదే సందర్భంగా క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని నాగరాజా ఫైనాన్స్ ఆధ్వర్యంలో వాహనాలపై ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. వినియోగదారులకు మరింత లాభదాయకంగా ఉండేలా ఈ ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.
ఈ ప్రత్యేక ఆఫర్‌లో భాగంగా ఆటోలు కొనుగోలు చేసే వారికి క్యాష్ డిస్కౌంట్, మిక్సర్ ఉచితం, ఫుల్ ట్యాంక్ డీజిల్ ఉచితం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా కేవలం రూ.29,999 ప్రారంభ డౌన్ పేమెంట్‌తో వాహనం పొందే అవకాశం ఉండగా, స్పాట్ ఫైనాన్స్, స్పాట్ డెలివరీ సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.
ఈ ఆఫర్లు పరిమిత కాలానికి మాత్రమే వర్తిస్తాయని, వినియోగదారులు ఈ సంక్రాంతి ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ప్రతినిధులు కోరారు. మరిన్ని వివరాల కోసం రాజమండ్రి సమీపంలోని నాగరాజా ఫైనాన్స్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని సూచించారు.
సంప్రదింపు నంబర్లు:
9553812444, 9396225599,

## ఏడువారాల వెంకటేశ్వర స్వామి దర్శనం -అన్న దాన పథకానికి భక్తులు విరాళం




**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 23:**ధర్మసౌభాగ్య సమన్వయం "దర్శనం పాపనాశనం, దానం భవబంధ విమోచనం"
అనే శాస్త్రోక్త భావనను ప్రతిబింబిస్తూ, ఏడువారాల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల నుండి భక్తులు విశేషంగా తరలివస్తున్నారు.
మంగళవారం స్వామివారి ఆలయ సన్నిధిలో విశిష్ట పూజా కార్యక్రమాలు వేదోక్త మంత్రోచ్చారణలతో ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారి వసంత మండపంలో జరిగిన అష్టోత్తర నిత్య కళ్యాణ మహోత్సవంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి దివ్య ప్రసాదాలను స్వీకరించారు.
అనంతరం ఆలయ సన్నిధిలో నిరంతరం నిర్వహించబడుతున్న అన్నప్రసాద స్వీకరించారు.
"అన్నదానం మహాదానం" అనే సనాతన ధర్మసూత్రాన్ని ఆచరణలో నిలిపారు. ఈ సందర్భంగా అన్నదాన పథకానికి భక్తులు విరాళాలు సమర్పించారు.
తెలంగాణ రాష్ట్రం, నిజాంపేట్ %-% హైదరాబాద్‌కు చెందిన బొందిలి భరద్వాజ్ సింగ్ వారి కుటుంబ సభ్యులు 36,000 రూ, అలాగే నిడదవోలు మండలం, సమేశ్రగూడెం కు చెందిన విజ్ఞాన్ వికాస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వారు కుటుంబ సభ్యులతో కలిసి 25,000 రూ, అన్నదాన పథకానికి విరాళంగా అందజేశారు.
వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారి శ్రీనివాస్ స్వామివారి దివ్య చిత్రపటాన్ని బహూకరించి కృతజ్ఞతలు తెలిపారు.

## వస్తు సేవలు వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: డాక్టర్ డి సునీత.



ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం.

**ఏలేశ్వరం, పెన్ పవర్, 23 డిసెంబర్:** వస్తు సేవలు వినియోగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత అన్నారు.జాతీయ వినియోగ దారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ అధ్యక్షతన వస్తు సేవల వినియోగం పై కళాశాల వాణిజ్య విభాగ అధ్యాపకులు వి. రామ రావు , డా. బంగార్రాజు అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఒక దేశం ఆర్థిక వ్యవస్థలో వినియోగదారులు కీలక పాత్ర వహిస్తారని, తయారు అయ్యే వస్తువులు కానీ, సేవలను వినియోగదారులు వాడకుంటే , ఉత్పత్తిదారులకు ఉత్పత్తి చేయడానికి ప్రేరణనే ఉండదని అన్నారు. ఆర్థిక రంగం, వ్యాపార రంగం , ప్రచార రంగాలలో వినియోగ దారుడు కీలక భూమిక పోషిస్తాడని అటువంటి వినియోగ దారుని హక్కులు పరిరక్షించే భాధ్యత కంపెనీలు, వస్తు ఉత్పత్తి సంస్థల పై ఉందని అన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం భారతదేశంలో 1986 డిసెంబర్ 24న అమల్లోకి వచ్చిందని అన్నారు. ఆ రోజు నుంచి ప్రతి సంవత్సరం డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారని అన్నారు.సాంకేతికత పెరగడంతో డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు, టెలి మార్కెటింగ్ తదితరాలు అందుబాటులోకి వచ్చాయని ,దీంతో వినియోగదారుల కోసం కేంద్ర ప్రభుత్వం పాత చట్టం స్థానంలో 2019లో కొత్త రక్షణ చట్టం రూపొందించింది అన్నారు. 2020 జులై 20 నుంచి ఇది దేశమంతటా అమల్లోకి వచ్చిందని. 'వినియోగదారుడా మేలుకో' అనే నినాదంతో వినియోగదారుల వ్యవహారాలు ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందని విద్యార్థులు ఈ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు . ఈ కొత్త చట్టంలో ఈ కామర్స్ నిబంధనలు తీసుకురావడంతో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలకు కూడా ఇది వర్తించనుందని అన్నారు. జిల్లా స్థాయిలో కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిషన్ ఉంటుందని , వస్తు సేవల్లో లోపాలు జరిగితే ఈ కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, న్యాయవాది సాయం లేకుండా నేరుగా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.రూ.5 లక్షలు విలువైన వస్తుసేవల వరకు సంబంధించిన కేసులలో ఎలాంటి కోర్టు ఫీజు చెల్లించనక్కర్లేదని, చట్ట ప్రకారం కేసు నమోదైన 120 రోజుల్లోపు తీర్పులు వెలువరిస్తారని వివరించారు. జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పుపై అసంతృప్తి ఉంటే రాష్ట్ర కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని దేశంలో ఎక్కడ వస్తువు కొన్నా, ఎక్కడ సేవా లోపం ఉన్నా ఆ వినియోగదారుడు నివసించే లేదా ఉద్యోగం చేసే జిల్లా కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని , .రూ. 50 లక్షలు విలువైన వస్తుసేవలకు సంబంధించిన కేసుల వరకు జిల్లా స్థాయిలో విచారిస్తారని రూ. 50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు విలువజేసే కేసులను రాష్ట్ర కమిషన్‌లో విచారిస్తారని,రూ. 2 కోట్ల విలువ కన్నా పైన ఉంటే జాతీయ వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాలని తెలియజేశారు. విద్యార్థులందరు మోసపోకుండా వినియోగ దారుల హక్కుల పై అవగాహన కలిగి తోటి వారికి కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు, కె. సురేష్. డా. శివప్రసాద్. డా. ఎస్‌కే మదీనా, వీరభద్ర రావు, శ్రీలక్ష్మి,డా. కె,మేరి రొసిలిన పుష్పా సతీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అవిడిలో రైతులకు యూరియా సరఫరా సవ్యంగా కొనసాగుతోంది



**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్23:**కొత్తపేట నియోజకవర్గంలోని అవిడి గ్రామంలో రైతులకు అవసరమైన యూరియా ఎరువు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని నాయకులు స్పష్టం చేశారు. కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలు,సొసైటీ బ్యాంకులలో యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు.రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని,వైసీపీ నాయకులు చేస్తున్న రాజకీయ ప్రలోభాలను నమ్మవద్దని ఈ సందర్భంగా కోరారు.అవిడి సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు సూరవరపు రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ,రైతులకు ఎరువుల కొరత లేదని,అవసరమైన మేరకు యూరియా సరఫరా కొనసాగుతోందని చెప్పారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు నిద్రమత్తు వీడి వాస్తవాలను గుర్తించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో అవిడి సొసైటీ బ్యాంక్ ప్రతినిధులు రామారావు,జనసేన పార్టీ నాయకులు అడపా ఆనంద్,తోరాటి నారాయణమూర్తి, చిల్లి ప్రసాద్,సూరవరపు వెంకటేశ్వరరావు,చింతా సుబ్రహ్మణ్యం,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బూసి విష్ణుమూర్తి,చోడపనీడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.అలాగే తెలుగుదేశం,జనసేన, బీజేపీ నాయకులు ,పలువురు రైతులు హాజరై తమ మద్దతు తెలిపారు.రైతులు ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని,నేరుగా సొసైటీ బ్యాంకుల ద్వారా యూరియాను పొందాలని నాయకులు సూచించారు.

## బుల్లెద్దుపాలెం గ్రామ రైతులకు చిరు సత్కారం..

తెలుగు రైతు అధ్యక్షులు పుప్పాల వెంకటరత్నం..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 23:** కోరుకొండ మండలం బుల్లెద్దు పాలెం రైతులకు రాజానగరం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు పుప్పాల వెంకటరత్నం చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది అని దేశానికి అన్నం పెట్టే అన్నదాత ఋణం ఎప్పటికీ తీర్చుకోలేనిది అని నియోజకవర్గ రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆత్మీయ సమావేశం..రాబోవు రోజులకు..మీ శుభ సంకేతం... రాష్ట్ర విప్,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్



**పెన్ పవర్ తాడేపల్లిగూడెం , డిసెంబర్ 23:**కూటమి ప్రభుత్వ తాడేపల్లిగూడెం నియోజకవర్గం అన్ని పార్టీల నాయకుల సహాయ సహకారాలతో తలపెట్టి విజయవంతంగా నిర్వహించిన ప్రతి కార్యకర్తకు తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తాడేపల్లిగూడెం మండలం కొండాలమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి జనసేన తెలుగుదేశం పార్టీ మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు, అధికారులు, పాత్రికేయులు విశేషంగా విచ్చేసి పండుగ వాతావరణం లో సంక్రాంతి ముందుగానే వచ్చేసింది అన్నట్టు జరిగిందని ఆయన అన్నారు. రాబోవు రోజులను రానున్న ఎన్నికలకు కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ పిలిచిన ప్రతి ఒక్కరు హాజరయ్యారని ఆయన చెప్పారు. అన్ని శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని చెప్పారు. జనసేన యువనాయకులు బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని అందుకున్న ప్రతి ఒక్కరూ ఆత్మీయ సమావేశంలో పాల్గొని విందును ఆస్వాదించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఒక కార్యక్రమం విజయవంతం కావాలంటే ఎందరో కష్టం ఉంటుందని వారందరికీ నా వందనాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తన వెన్నంట ఉన్నారని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉంగుటూరు శాసనసభ్యులు, పత్సమట్ల ధర్మరాజు, గోవిందరావు, తోట గోపి, ఈతకోట తాతాజీ,మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, పుల్లా బాబి, అడపా ప్రసాద్, తోట రాజా, పరిమి రవికుమార్ , పట్నాల రాంపండు,కసిరెడ్డి మధులత, వాడపల్లి సుబ్బరాజు, బేతిన సాయి గిరిధర్, రామ్ లక్ష్మణ్, పాతూరి రాంప్రసాద్ చౌదరి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలు

* కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 23:**ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు ప్రతి డివిజన్‌లో ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు.మంగళవారం కాకినాడ నగరంలోని రేచర్లపేటలో 4, 5, 6, 7, 8 డివిజన్లకు సంబంధించిన ప్రజా దర్బార్‌ను నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొని ఆయా డివిజన్ల నుంచి భారీగా తరలివచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ కూడా పాల్గొని ప్రజలను పలకరించారు.అదే విధంగా మధ్యాహ్నం పరలోపేటలోని ఏ.ఎం.జి. స్కూల్ వద్ద 9, 10, 11, 12, 13 డివిజన్లకు సంబంధించిన ప్రజా దర్బార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజా దర్బార్ కార్యక్రమంలో పెన్షన్లు, ఇల్లు%–%స్థలాల మంజూరు, ఒంటరి మహిళ పెన్షన్ వంటి వ్యక్తిగత సమస్యలతో పాటు డ్రైనేజీ నిర్మాణం, దోమల నివారణ, వీధి లైట్లు సరిగా వెలగకపోవడం, కుక్కల బెడద వంటి పౌర సమస్యలపై పెద్ద సంఖ్యలో అర్జీలు అందాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను సత్వరంగా పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డివిజన్ వారిగా నాలుగు డివిజన్లకు ఒకే చోట ప్రజా దర్బార్ నిర్వహించే విధానాన్ని ప్రారంభించామని వెల్లడించారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డు చేసి, తగిన పరిష్కారం వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కే.టి. సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్,ఎస్ఈపి వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా. పృధ్వి చరణ్, డీసీపీ కృష్ణారావు, టీపీఆర్వో శైలజ, ఏసీపీ శ్రీధర్, కార్పొరేషన్ సెక్రటరీ లక్ష్మి, కార్పొరేషన్ మేనేజర్ సీతారాం, అకౌంటెంట్ రామశాస్త్రి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అదిత్య విశ్వవిద్యాలయంలో తొలి అంతర్జాతీయ ఫోరెన్సిక్ సైన్స్ సదస్సు కు ఎర్పాటు"




**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ ,23:**అదిత్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఫోరెన్సిక్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ మరియు డిజిటల్ ఫోరెన్సిక్స్ అంశాలపై 1వ అంతర్జాతీయ సదస్సు ను 2026 మార్చి 13 మరియు 14 తేదీల్లో నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ ప్రో–చాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి తెలిపారు.

సదస్సుకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను నేడు ఆవిష్కరించడంతో పాటూ రిజిస్ట్రేషన్లు 25 %ప్త% డిసెంబర్ నుంచి ప్రారంభం కానున్నాయి, ఈ సదస్సు ద్వారా దేశ%–%విదేశాల నుంచి అకడమిషియన్లు, పరిశోధకులు, నిపుణులు, విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చి తాజా పరిశోధనలు, సవాళ్లు మరియు సాంకేతిక అభివృద్ధిపై చర్చించనున్నారు అని కాన్ఫరెన్స్ చైర్, విలాస్ అనిల్ చవాన్ (అసోసియేట్ డీన్, స్కూల్ ఆఫ్ సైన్సెస్) , తెలిపారు

ఈ కార్యక్రమంలో డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి (డిప్యూటీ ప్రో–చాన్సలర్), డా. రామ శ్రీ (ప్రో వైస్ చాన్సలర్ %–% అకడమిక్స్), డా. ఎ. రమేష్ (ప్రో వైస్ చాన్సలర్ %–% ఇంజినీరింగ్ అండ్ సైన్సెస్), డా. జి. సురేష్ (రిజిస్ట్రార్) పీ.వి. నాగేశ్వరరావు (అసిస్టెంట్ ప్రొఫెసర్) మరియు బి.వి.ఎస్.ఎస్. ఉదయనాథ్ (అసిస్టెంట్ ప్రొఫెసర్)లు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులు పౌష్టికాహారం పై అవగాహన కలిగి ఉండాలి



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 23:**

జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అంబాజీపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగళవారం విద్యార్థులకు అవగాహన సమావేశం కోకో ఫెడ్ చైర్ పర్సన్ అరిగెల బలరామ మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ. ఉదయ భాస్కర్ మాట్లాడుతూ ఆహార భద్రత అదేవిధంగా మంచి పౌష్టికాహారంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నరు. జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించి ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించి రక్షణతో ప్రయాణం చేయాలని అన్నారు.

అనంతరం విద్యర్థుల తల్లిదండ్రులకు హెల్మెట్లు అందచేసారు. ఈ కార్యక్రమంలో

లీగల్ మెట్రాలజీ అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎస్ ఎస్ ఏ పి డి శ్రీమతి జి మమ్మీ, జెడ్పిటిసి బూడిద వరలక్ష్మి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఏ డి ఈ జి. అన్నవరం, వైస్ చైర్మన్ మాలే శ్రీ నివాస్ నగేష్, బీవీ సత్యనారాయణ, ఎం. నాగభూషణం, ఈతకోట నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ శాఖ ఎస్సే రైటింగ్, వృకృత్వపు పోటీ ల లో గెలుచుకున్న విద్యార్థులు కు మోమెంటోలు అందచేశారు. అనంతరం పాఠశాల సంస్కృత ఉపాధ్యాయులు శ్రీ దేవరకొండ వెంకటరమణారావుకి ఘనంగా సన్మానం చేశారు.

## వాడపల్లి పాలకమండలి ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పై సమీక్ష



వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ )

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబరు 23 :**వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనెల 29న జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ )మంగళవారం తన నివాసంలో కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కార్యక్రమ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ఏర్పాట్లు, ఆహ్వాన పత్రాల పంపిణీ, భక్తులు%–%అతిథులకు అవసరమైన వసతులపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా విభాగాలకు బాధ్యతలను కేటాయించారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థంగా చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు (బాబు ) ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాథం మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం పురపాలక కార్యలయం లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 23.**తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలోని కౌన్సిల్ హాల్ యందు మున్సిపల్ కమిషనర్ శ్రీ యేసు బాబు గారి ఆధ్వర్యం లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ కార్యక్రమం లో తాడేపల్లిగూడెం శాసన సభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ ఆర్డీవో శ్రీమతి ఖతీమ్ కౌసర్ భానో, ఎమ్ ఆర్ ఓ సునీల్ కుమార్ పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. అన్ని మతాలు సమానమే అని అందరూ సమానమే అని అందరూ కలిసికట్టుగా క్రీస్తు చూపించిన ప్రేమ మార్గంలో ముందుకు నడవాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో పురపాలక సంఘం ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైయినేజీ పూడికతీసారు...

* మట్టిని తరలించడం మరిచారు...
* సిసి రోడ్డు పైనే మట్టి గుట్టలు



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 23:**గ్రామ పంచాయతీ ల పరిపలానలో రహదారులు, డ్రెయినేజీ లను ఆధునికీకరణ చేసి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలి. మాచవరం గ్రామ పంచాయతీ పరిధిలోని నాగాబాత్తుల వారిపాలెంలో డ్రెయినేజీ పూడికతీత పనులను చేపట్టి నెలలు గడుస్తున్నా ఆ మట్టిని తరలించకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ ల పూడికతీత పనులు చేపట్టి నెలలు గడిచాయని మట్టి ని తరలించకపోవడంతో రహాదారి కి అడ్డుగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషిచేయాలని రహదారిపై ఉన్న మట్టి ని తొలగించకపోవడంతో సి సి రోడ్డు పాడైపోతుందని మట్టి ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని నివాస ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## పశ్చిమ గోదావరి వండర్స్ గా జిల్లా క్రికెట్ ఉపాధ్యాయులు జట్టు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 23.**పశ్చిమ గోదావరి వండర్స్ గా జిల్లా క్రికెట్ ఉపాధ్యాయులు జట్టు ఆవిర్భవం. ఈ జట్టు కీ కెప్టెన్ గా పెంటపాడు ఎం ఈ వో డాక్టర్ టీవీ రామకృష్ణ నియమితులయ్యారు ప్రతిష్టాత్మకంగా జిల్లా స్థాయి లో క్రికెట్ మ్యాచ్ పెంటపాడు మండలం ఆచంట మండలానికి జరిగిన ఫైనల్ మ్యాచ్ లో అత్యంత ఉత్కంట భరితం గా జరిగిన పోరులో పెంటపాడు మండలం ఉత్తమ ప్రదర్శన ఇచ్చి విజయ దంకా మ్రోగించింది. 10 ఓవర్ల మ్యాచ్ లో తోలుత పెంటపాడు జట్టు 84 పరుగుల చేసింది అనంతరం బ్యాటింగ్ కీ దిగిన ఆచంట జట్టు 61పరు గులు చేసి ఓటమి పాలయ్యింది దీంతో పెంటపాడు మండలం జట్టుని జిల్లా విజేత గా ప్రకటించి క్రీడాకారుల జయ జయ ద్వానాల మధ్య విజేత గా ప్రకటించారు.జట్టు సభ్యులు ఎం ఈ వో టీవీ రామ కృష్ణ శేఖర్ బాబు షరీఫ్ సాయి సతీష్ వెంకట రత్నం కుదుళ్ల నారాయణ రావు సాయి పోచయ్య పాలూరి రామ కృష్ణ కిరణ్ శివ గణేష్ పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ విద్యుత్ వినియోగం పొదుపు చేయాలి

* విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. అన్నవరం



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 23:**ప్రతీ ఒక్కరూ విద్యుత్ వినియోగాన్ని పొదుపు చేయాలని తద్వారా కరెంట్ బిల్లులు తగ్గించుకోవాలని,

సోలార్ విద్యుత్ పై అవగాహన చేసుకోవాలని అమలాపురం విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. అన్నవరం

సూచించారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ నందు మంగళవారం విద్యుత్ పొదుపుపై విద్యార్థులతో నిర్వహించిన వ్యాచరచన, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన 12 మంది విద్యార్థిని విద్యార్థులకు అధికారులు, ప్రతినిధుల మీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా పాల్గొన్న జి. అన్నవరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ ను పొదుపు వినియోగించాలని, విద్యుత్ పొదుపు మన అందరి బాధ్యత అని, విద్యుత్ ను పొదు చేసే దిశగా అందరూ అడుగులు వేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు ఈరోజు నుండే విద్యుత్ ను పొదుపు చేసి భవిష్యత్తు భావితరాలకు వెలుగులు నింపాలని అవసరమైతేనే విద్యుత్ వాడాలని అన్నారు. వెలుతురు ఉన్నచోట లైట్లు నిలుపుదల చేయాలని ఎక్కువ స్టార్ రేటెడ్ కలిగిన విద్యుత్ గృహోపకరణాలు మాత్రమే వాడాలని అన్నారు. సోలార్ విద్యుత్ కొరకు అడుగులు వేయాలని తద్వారా కరెంట్ బిల్లులు తగ్గించుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ పి. కవిత, ఉప ఇంజనీర్ కె.మోహన్ విద్యుత్ శాఖ సిబ్బంది , ఎంఈఓ ఉపాధ్యాయులు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, కోకోఫెడ్ చైర్మన్ అరిగెల బలరామ మూర్తి, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## దుర్గావిద్యుత్ నగర్ ఝాన్సీ లక్ష్మీబాయ్ పార్కు నగరానికి ఆదర్శం

* ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ




**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 23:**కాకినాడ నగరంలోని దుర్గావిద్యుత్ నగర్‌లో గల ఝాన్సీ లక్ష్మీబాయ్ పార్కు నగరంలోనే అన్ని పార్కులకంటే ఆదర్శంగా నిలుస్తోందని నగర పాలక సంస్థ ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు.మంగళ వారం ఉదయం ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ దుర్గావిద్యుత్ నగర్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా దుర్గావిద్యుత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీలోని ప్రధాన డ్రైనేజీ సమస్యలు, పల్లంగా ఉన్న రోడ్లను ఎత్తు చేయాల్సిన అవసరం తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం కాలనీలోని ఝాన్సీ లక్ష్మీబాయ్ పార్కును ఇన్‌చార్జీ కమిషనర్ సందర్శించారు. ఈ పార్కును దుర్గావిద్యుత్ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రమదానంతో, స్వయం వనరులతో అభివృద్ధి చేసిన విధానాన్ని నాడు – నేడు ఫ్లెక్సీల ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, దుర్గావిద్యుత్ నగర్‌లోని ఝాన్సీ లక్ష్మీబాయ్ పార్కు కాకినాడ నగరానికి ఆదర్శ పార్కుగా నిలుస్తోందన్నారు. నగరంలోని ఇతర రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కూడా తమ ప్రాంతాల్లోని పార్కులను ఇదే విధంగా అభివృద్ధి చేసుకుంటే నగర సౌందర్యం మరింత మెరుగుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గావిద్యుత్ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మూర్తి మాట్లాడుతూ, ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నగరంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎస్.ఇ. వెంకట్రావు, డీసీపీ కృష్ణరావు, హెల్త్ ఆఫీసర్ డా.పృధ్వీచరణ్, ఈఈ కనకరావు,ఏసీపీ శ్రీధర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గారావు,సచివాలయ సిబ్బంది, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ప్రధానులకు నివాళులు




**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 23 :** పైడిమెట్ట మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల నందు మంగళవారం దివంగత మాజీ ప్రధాన మంత్రులకు నివాళులు అర్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు మాజీ ప్రధాన మంత్రులు చరణ్ సింగ్, పి.వి.నరసింహారావు చిత్రపటాల వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు చరణ్ సింగ్, పివి నరసింహారావుల గురించి విద్యార్థులకు వివరించారు. డిసెంబర్ 23న చరణ్ సింగ్ జయంతి, పి.వి.నరసింహారావు వర్ధంతి అని చెప్పారు. ఇద్దరూ ప్రధాన మంత్రులుగా చేసిన కాలంలో దేశానికి ఎనలేని సేవలు అందించారన్నారు. చరణ్ సింగ్ మన దేశానికి 5వ ప్రధానమంత్రి అని, ఈయన రైతుల విజేత అనే పేరు పొందాడని, భారత రత్న బిరుదు పొందాడని, పి.వి నరసింహారావు బహుభాషా కోవిదుడని, తెలుగువాడని భారతదేశ 9వ ప్రధానమంత్రి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు ధర్మాన రాము, విద్యార్థులు ఉన్నారు.

# గిరిజన విద్యార్థి మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

* భారత్ ఆదివాసి పార్టీ రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ మద్దిటి అంజిరెడ్డి డిమాండ్



**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 23:** గిరిజన విద్యార్థి మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని రంపచోడవరం నియోజకవర్గం భారత్ ఆదివాసి పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ మద్దిటి అంజిరెడ్డి డిమాండ్ చేశారు.

వసతి గృహాలలో ఉన్న గిరిజన విద్యార్థులకు సకాలంలో సరియైన వైద్యం అందక మృత్యువాత పడుచున్నారని ఆరోపించారు. ప్రతి వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు సకాలంలో వైద్య సహాయం చేయాలని అధికారులు ఆదేశిస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. కానీ గిరిజన విద్యార్థులకు సకాలంలో వైద్యసాయం అందడం లేదని ఆరోపించారు. వై.రామవరం మండలం ములసల పాలెం గ్రామానికి చెందిన బచ్చల సాయి కుమార్ రెడ్డి (8) అనారోగ్యంతో వైద్య సహాయం అందక మంగళవారం మరణించాడని తెలిపారు. దీనికి సంబంధించిన అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి దోసు లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన విద్యార్థి అడ్డతీగల మండలం వెదురు నగరంలో ఉన్న జీవీకే ఓ హెచ్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్నాడని తెలిపారు. విద్యార్థి మరణంతో ములసాల పాలెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయని ఆయన తెలిపారు. ఇకనైనా గిరిజన సంక్షేమ అధికారులు స్పందించి అనారోగ్యంతో ఉన్న విద్యార్థులకు సకాలంలో వైద్య సహాయం అందించి, వారి జీవితాలను కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని, తల్లిదండ్రుల గర్భ శోకమును మిగిలించవద్దని ఆయన వేడుకున్నారు.

# నగరం లో ఆహ్లాదకరంగా పార్కుల అభివృద్ధి

కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 23:** నగర ప్రజలకు ఆరోగ్యంతో పాటు చక్కటి ఆహ్లాదాన్ని పంచే విధంగా పార్కులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. మంగళవారం గాదాలమ్మ నగర్, సాయిదీపిక నగర్, మోరంపూడిలోని పలు పార్కులను ఆయన సందర్శించారు. పార్కులలో జరుగుతున్న అభివృద్ధి పనులు, గ్రీనరీని పరిశీలించారు. ప్రజల విశ్రాంతి, వినోదానికి అనువుగా పార్కులను అభివృద్ధి చేయాలన్నారు .పనుల నాణ్యతను కాపాడుతూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పార్కుల రక్షణకు కాంపౌండ్ వాల్స్, టాయిలెట్లు, వాకింగ్ ట్రాక్, అవసరమైన బెంచీల ఏర్పాటుతో పాటు ఆధునీకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఓపెన్ జిమ్ పరికరాలు, పిల్లల ఆట వస్తువుల నాణ్యతను పరిశీలించారు. అలాగే పార్కుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం కోరుకొండ రోడ్డులో 300 ఎం ఎం పంపింగ్ లైన్ మరమ్మతు పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఈఈలు మదర్సా అలీ, మాధవి, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

# రౌడీ షీటర్లు, పాత నేరస్తులకు జిల్లా ఎస్పీ ప్రత్యేక కౌన్సిలింగ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 23:** త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లు, పాత నేరస్తులకు తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహా కిషోర్ సుమారు 6 గంటల పాటు నిరంతరాయంగా ప్రత్యేక కౌన్సిలింగ్ ను నిర్వహించారు. జిల్లాలో నేర నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ విస్తృత ప్రత్యేక చర్యలు తీసుకుం టుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడంతో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ చర్యలు కూడా తీసుకుంటామన్నారు.

ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో, కష్టపడే తత్వాన్ని అలవర్చుకుని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజంలో గౌరవంగా జీవించాలని హితవు పలికారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. వారి జీవన విధానం, ఉపాధి, నివాస ప్రాంతాలు తదితర వివరాలను పోలీస్ డేటాబేస్లో నమోదు చేసి, వారి రోజువారీ కార్యకలాపాలపై పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగించేందుకు, ప్రజల భద్రతే ధ్యేయంగా జిల్లా పోలీసు శాఖ అవగాహన, నియంత్రణ చర్యలను నిరంతరం కొనసాగిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్. బి.ఎం మురళీకృష్ణ , డి.ఎస్.పి( ఎస్ బి) బి. రామకృష్ణ, డీఎస్పీ (నార్త్ జోన్ సెంట్రల్ జోన్) వై. శ్రీకాంత్ , ఇన్స్పెక్టర్ (డి సి ఆర్ బి) పవన్ కుమార్ రెడ్డి , ఇన్స్పెక్టర్ (త్రీ టౌన్) వి. అప్పారావు , సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సెక్యూరిటీ, శానిటేషన్ కార్మికులకు 138 జీవో ప్రకారం జీతాలు మంజూరు చేయాలి



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 23:** సెక్యూరిటీ, శానిటేషన్ కార్మికులకు 138 జీవో ప్రకారం వేతనాలు మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ,సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ జీజీహెచ్ కమిటీ అధ్యక్షులు కె.వి. రామయ్య ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. సెక్యూరిటీ గార్డుల జీతాల పెంపుదల, సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం ఉదయం మస్టర్ సమయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ,శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ జూన్ నెల నుంచి విధులు ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. అదనపు డ్యూటీల బకాయి వేతనాలు ఇప్పటికీ చెల్లించలేదని,క్యాజువల్ లీవ్స్ అమలు చేయడం లేదని తెలిపారు. 138 జీవో ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్ కార్మికులకు రూ. 18,600 వేతనం మంజూరు చేయాల్సి ఉండగా,కాకినాడ జీజీహెచ్‌లో శానిటేషన్ కార్మికులకు రూ. 14,760 ఇస్తూ, సెక్యూరిటీ గార్డులకు మాత్రం కేవలం రూ. 12,100 మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో అర్థాకులతో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు సంక్రాంతి లోపు జీవో ప్రకారం వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మంచి ప్రభుత్వం వచ్చిందని నమ్ముతున్నామని, అయితే మహిళలను వేధింపులకు గురిచేసే వ్యక్తులను ప్రజాప్రతినిధులు ప్రోత్సహించకూడదని అన్నారు. రాజకీయ అండదండలతో కొంతమంది వ్యక్తులు ఎమ్మెల్యే తాలూకా అంటూ ప్రచారం చేసుకుంటూ కాకినాడ జీజీహెచ్‌లో సెక్యూరిటీ గార్డులను బెదిరింపులకు గురిచేస్తున్నారని,మహిళల పట్ల సభ్యతా సంస్కారం లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలను లైంగిక వేధింపులకు గురిచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా వారిని యథావిధిగా విధుల్లోకి చేర్చుకుంటే యూనియన్ ఆధ్వర్యంలో పనులు నిలిపివేతకు దిగుతామని,మహిళల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ జాన్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాయుడు అప్పారావు,కోశాధికారి మధు,రమణమ్మ, లోవ కాటూరి రాజు, వెంకటేష్,మీరాబి, శ్రీవల్లి, భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు

# శాస్త్రీయ దృక్పథంతోనే సమాజ సమస్యలకు పరిష్కారం




ఎమ్మెల్సీ బి. గోపిమూర్తి

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 23:** శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించినప్పుడే సమాజంలో ఉన్న అనేక సమస్యలకు సరైన పరిష్కారం లభిస్తుందని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి. గోపిమూర్తి అన్నారు. జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో కాకినాడలోని జేఎన్‌టీయూకే విశ్వవిద్యాలయంలో గత మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జెవివి రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు అధ్యక్షత వహించగా, ముఖ్య వక్తగా ఎమ్మెల్సీ బి. గోపిమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రసాంకేతిక రంగాలలో సాధించిన ప్రగతి ఫలాలు సామాన్య ప్రజలందరికీ అందుబాటులోకి రావాలని అన్నారు. జెవివి రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ నిర్మాణమే లక్ష్యంగా గత 38 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక కృషి చేస్తోందన్నారు. మూఢ నమ్మకాల నిర్మూలన,పర్యావరణ పరిరక్షణ,అందరికీ విద్య, నాణ్యమైన వైద్యం కోసం జెవివి బహుళ కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. భావితరాలకు అభివృద్ధికర సమాజాన్ని అందించేందుకు శాస్త్రీయ దృక్పథాన్ని మరింత విస్తరించే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు, సైన్స్ పట్ల ఆసక్తిని రేకెత్తించేందుకు ప్రతి ఏడాది చెకుముకి సైన్స్ సంబరాలను పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ ఏడాది పాఠశాల స్థాయి సంబరాలలో 4 లక్షల 60 వేల మంది విద్యార్థులు పాల్గొనడం సైన్స్ పట్ల పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమని అన్నారు. వచ్చే నెలలో యురేకా సైన్స్ ప్రయోగాల పోటీలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్ మాట్లాడుతూ మూఢ నమ్మకాలను దూరం పెట్టి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హేతుబద్ధమైన ఆలోచన కలిగి ఉంటేనే భావితరాలకు మంచి సమాజాన్ని అందించగలమన్నారు. సత్యా స్కాన్ డైరెక్టర్ డాక్టర్ కాదా వెంకటరమణ మాట్లాడుతూ మత్తు పదార్థాల ప్రభావం పిల్లల భవిష్యత్తుపై తీవ్రంగా ఉంటుందని, పెద్దలు వాటికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెకుముకి సంబరాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఎం. మురళీధర్,కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి వంశీకృష్ణ, రాష్ట్ర చెకుముకి కన్వీనర్ కె.ఎం.ఎం.ఆర్. ప్రసాద్, యూటీఎఫ్ నాయకులు ప్రభాకర్ వర్మ, జెవివి రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి చెకుముకి విజేతలురాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కర్నూలు జిల్లా ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ స్కూల్ ప్రథమ స్థానం సాధించగా, శ్రీ నరసింహ గవర్నమెంట్ హై స్కూల్ (గుంటూరు) ద్వితీయ, జెడ్పి హెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ బుదిరెడ్డిపల్లి (శ్రీ సత్యసాయి జిల్లా) తృతీయ స్థానంలో నిలిచాయి. ప్రైవేటు పాఠశాలల విభాగంలో ది ఏతేనా స్కూల్ (కర్నూలు) ప్రథమ, శ్రీ సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ (వైయస్సార్ కడప) ద్వితీయ, ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ (గంగరాజు నగర్, కాకినాడ) తృతీయ స్థానాలు సాధించాయి. విజేతలైన విద్యార్థులకు బహుమతులు, మెమొంటోలు, అభినందన పత్రాలను ఎమ్మెల్సీ బి. గోపిమూర్తి, జెవివి రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు, డీఈఓ పి. రమేష్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే రాష్ట్ర స్థాయి చెకుముకిలో పాల్గొన్న అన్ని పాఠశాలల విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు.

# కొత్త గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఉపసంహరించాలి





* ఎంజీ నరేగాను సక్రమంగా అమలు చేయాలి
* గంగవరం లో ధర్నా

**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 23:** గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం, పేదల వలసలను మరింత పెంచే కేంద్ర ప్రభుత్వ నూతన గ్రామీణ ఉపాధి హామీ చట్టం వికసిత భారత్ గ్యారంటీ ఆఫ్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ (వీబీజీ రామ్‌జీ) ను వెంటనే ఉపసంహరించాలని, పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీ నరేగా) ను మెరుగైన సవరణలతో సక్రమంగా అమలు చేయాలని ఏజెన్సీ గిరిజన సంఘం, రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) నాయకత్వంలో మంగళవారం గంగవరం లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గంగవరం వై జంక్షన్ వద్ద మానవహారం చేపట్టి, అక్కడి నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో కొత్త ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని, పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని నినాదాలు చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు, కొండమొదలు సర్పంచ్ వేట్ల విజయ, సంఘం నాయకులు వి. సత్యనారాయణ మాట్లాడుతూ

ఎంజీ నరేగా చట్టానికి పేరు మార్పు చేయడమే కాకుండా, దాన్ని మరింత నీరుగార్చేలా కేంద్ర ప్రభుత్వం కొన్ని సవరణలతో ఈ నెల 16న పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. విపక్షాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా సరైన చర్చకు అవకాశం ఇవ్వకుండానే 18 నాటికి చట్టంగా మార్చడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. లోపాలు, అవకతవకలు ఉన్నప్పటికీ ఎంజీ నరేగా గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలకు కొంతమేర ఉపశమనం కలిగిస్తోందని, అలాంటి చట్టాన్నే కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తోందని ఆరోపించారు.

ఉపాధి హామీ పథకంలో ఇప్పటివరకు వేతన వ్యయంలో 90 శాతం కేంద్రం, 10 శాతం రాష్ట్రాలు భరిస్తుండగా, కొత్త చట్టంలో కేవలం 60 శాతం మాత్రమే కేంద్రం భరిస్తామని చెప్పడం ద్వారా రాష్ట్రాలపై భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. రాష్ట్రాలు చేసుకునే పనులపై కూడా కేంద్రం నియంత్రణ పెంచుకుంటోందన్నారు.

గ్రామీణ పేదలకు భూమిపై హక్కులు కల్పించాలని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వాలని, గ్రామీణ ఉత్పత్తుల ఆధారిత వ్యవసాయ పరిశ్రమలను అభివృద్ధి చేసి శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతవరకు పాత ఎంజీ నరేగాను అమలు చేయాలని, ఉపాధి కూలీలకు రోజుకు రూ. 600 వేతనం ఇవ్వాలని, పని దినాలను 200 రోజులకు పెంచాలని, దేశవ్యాప్తంగా కూలీలకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కొత్త ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మణరావు కి అందజేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ డిమాండ్లను జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది ప్రజలు పాల్గొనగా, సంఘం నాయకులు వి. శ్రీరాములు, వంజం రాజు, కడబాల రామిరెడ్డి, ఇళ్ల రాంబాబు, నడిపూడి చిన్న పాపారావు, సంజీవరెడ్డి, బాడిస ముత్తయ్య, కొవ్వాసి చిట్టబ్బాయి తదితరులు పాల్గొని నాయకత్వం వహించారు.

# ఐఐటీ ఆల్ ఇండియా వాలీబాల్ టోర్నమెంట్‌లో శిరీష ఘన విజయం



**చింతూరు, పెన్ పవర్ డిసెంబర్ 23:** హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన ఐఐటీ ఆల్ ఇండియా వాలీబాల్ టోర్నమెంట్లో మద్రాస్ టీం కెప్టెన్‌గా చింతూరు ప్రాంతానికి చెందిన మేడిపల్లి సుధాకర్ (చిన్ని) కుమార్తె శిరీష పాల్గొని, తన జట్టుతో కలిసి మొదటి స్థానం సాధించి ఘన విజయం అందుకున్నారు.

ఈ విజయం సాధించిన సందర్భంగా చింతూరు క్రికెట్ అసోసియేషన్ సభ్యులు శిరీషను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ స్థాయి పోటీల్లో నాయకత్వ లక్షణాలతో పాటు క్రీడా ప్రతిభను ప్రదర్శించి యువతకు ఆదర్శంగా నిలిచిన శిరీష భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

శిరీష సాధించిన ఈ ఘన విజయంపై కుటుంబ సభ్యులు, క్రీడాభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

# బెథానీ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**కాత్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 23:** ఉప్పుడిలో బెథానీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను మంగళవారం ప్రిన్సిపల్ సిస్టర్ ఎలిజిబిత్ రాణి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు క్రీస్తు జన్మ దినకు సంబంధించిన నాటకాలు చేసి ఆకట్టుకున్నారు... చిన్నారుల నృత్యాలు అలరించాయి. పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. క్రిస్మస్ కేకు ను కోసి పంచారు. ఈ కార్యక్రమంలో లోకల్ మేనేజర్ దేసిమెని, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మం జోలికి రావద్దు అంటున్న కంబాల...

* రామసేన సభ్యులను ఇబ్బంది పెడుతున్న శ్రీరంగపట్నం నాయకులకు కంబాల సరైన సమాధానం..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 23:** ధర్మం జోలికి రావద్దు అంటున్న రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు మంగళవారం ఉదయం కోరుకొండ శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అన్నదాన కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరంగపట్నం గ్రామంలో కొంతమంది నాయకులు రామసేన సభ్యుల ఇబ్బంది పెడుతున్నారని తను ధర్మం కోసం పోరాడుతున్నానని ధర్మం జోలికి ఎవరూ రావద్దని ఆయన సమాధానం చెప్పారు. గ్రామంలో కొంతమంది కంబాల శ్రీనివాసరావు కూడా తిరిగితే ఏమీ రావని బెదిరిస్తున్నారని ఆయన తెలిపారు. గ్రామంలో వారు ఏమన్నా చేయాలనుకుంటే నేను రెండు వందల యాభై మందికి చేస్తున్నానని వాళ్ళు ఐదు వందల మందికి పనిచేయమని సమాధానం ఇచ్చారు. తను ధర్మం కోసం పోరాడుతున్నానని తనకు అడ్డు వస్తే ఆ భగవంతుడు ఊరుకోడని ఆయన అన్నారు.

# కార్పొరేట్‌లకు ప్రభుత్వ భూముల దోపిడీ

- కూటమి పాలనపై ప్రజా ఆగ్రహం
- విశాఖలో వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపణలు వైసీపీలోకి వంద మంది చేరిక



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 23 :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికొ దిలేసి కార్పొరేట్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులకు కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను దారా దత్తం చేస్తోందని విశాఖ దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుప ల్లి గణేష్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ విధానాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు.మంగళవారం ఆసీల్ మెట్ట పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారు వంద మంది ఆయన సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీల ఏర్పాటు కోసం కృషి చేస్తే, నేటి కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నించడం ప్రజలను తీవ్రంగా ఆందోళనకు గురి చేస్తోంద న్నారు. దీని వల్ల పేదలకు ఉచిత వైద్యం దూరమవుతుందని ఆరోపించారు.ప్రజా సమ స్యలను పట్టించుకోకుండా కూటమి నేతలు స్వప్రయోజనాలకే పరిమితమయ్యారని విమ ర్శించిన ఆయన, రాష్ట్ర అభివృద్ధి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత తప్పకుండా వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

వైసీపీలో వంద మంది చేరిక 30వ వార్డు ప్రెసి డెంట్ దశమంతులు మాణిక్యాలరావు ఆధ్వ ర్యంలో, విశాఖ దక్షిణ నియోజకవర్గం 30వ వార్డు రెల్లి వీధి ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకురాలు యార్ణమ్మతో పాటు వంద మంది వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్టీఐ సెక్రటరీ దశమంతుల చిన్ని, జిల్లా ఆర్టీఐ ప్రెసిడెంట్ వడ్డాది దిలీప్, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కోన శంకర్, సౌత్ మహిళా ప్రెసిడెంట్ వాసుపల్లి బంగారమ్మ, వార్డు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సంతోషి, బంగారు బాబ్జి, వేణు, రమేష్, సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల యేసు, గౌస్, గోవింద్ రాజ్, నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డి.రామవరం జంక్షన్ లో అడ్డతీగల సీఐ బి. నరసింహామూర్తి వాహనాల తనిఖీ..



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్, 23**: మంగళవారం అడ్డతీగల సిఐ బి. నరసింహమూర్తి అడ్డతీగల సర్కిల్ పరిధిలో డి. రామవరం జంక్షన్ లో వాహనాలు తనిఖీ చేశారు. ప్రతి వాహన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ యువతకు రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి తీసుకునే జాగ్రత్తల గురించి సైబర్ క్రైమ్ గురించి అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు. అలానే గంజాయి జోలికి పోవద్దని యువతకు తెలియజేశారు. గంజాయి పండించిన,రవాణా కు ఎవరైనా పాల్పడిన కఠిన చర్యలు తప్పవని సీఐ నరసింహమూర్తి హెచ్చరించారు. ఈ తనిఖీల లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు పై అవగాహన అవసరం.

ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు.



**మండపేట. పెన్ పవర్.డిసెంబర్ 23 :**ఇంధన పొదుపు పై అవగాహన అవసరమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు.

ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా మండపేట సబ్ డివిజన్ విద్యుత్ శాఖ నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విధ్యార్ధులను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అభినందించారు. ఇంధనపొదుపు సోలార్ వినియోగం పై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో మండపేట శ్రీ జవహర్ లాల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల రాయవరం శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్వారపూడి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల, విద్యార్థులు విజేతలు గా నిలిచారు. ఎమ్మెల్యే వేగుళ్ళ బహుమతులను అందజేశారు. వ్యాసరచన పోటీలలో ఎం.చరిష్మ, ఎన్.స్నిగ్ధ, ఎస్.కె.సుంతాన, సి.హెచ్.వైష్ణవి, ఎ.వీరవెంకట స్వామి, ఎల్.కరుణ సాయి నాగ పవన్, చిత్రలేఖన పోటీలలో కె.నిక్షిత, సి.హెచ్.సత్యప్రియ, ఎల్.గణేష్, కిరణ్, జె.సత్యనారాయణ రాజు, హేమలత లు గెలుపొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మండపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ శ్రీధర్, ద్వారపూడి, రాయవరం సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి, శ్రీనివాస్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం -జగదీశ్వరి



**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, డిసెంబర్ 23 .**

మానవుని యొక్క అవయవాలన్నింటిలో కళ్ళు ప్రధాన పాత్ర పోషిస్తాయని ఆంధ్రప్రదేశ్ క్రీడ సాధికారిక సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన నేత్ర వైద్య శిబిరాన్ని జగదీశ్వరి విజయ్ నాయక్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం అకీరా కంటి ఆసుపత్రికి చెందిన వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నామన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేత్రాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. కళ్ళు లేకపోతే జీవితం అంధకార మయం అవుతుందన్నారు. కంటికి సంబంధించిన సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే నేత్ర వైద్యుల్ని కలిసి తగు సూచనలు సలహాలు పొందాలన్నారు. మారుమూల గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ నేత్ర వైద్య శిబిరాన్ని స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగదీశ్వరి కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగుల భద్రతకు జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలు



అచ్యుతాపురం బ్రాండిక్స్ కంపెనీలో అవగాహన సదస్సు నిర్వహణ

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 23** : మహిళా ఉద్యోగుల భద్రత, రక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ కీలక చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అచ్యుతాపురం బ్రాండిక్స్ కంపెనీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఈ. శ్రీనివాసులు పర్యవేక్షణలో జరిగింది. సదస్సులో వన్ స్టాప్ సెంటర్ ఎస్సై పి.రాములమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళలకు సంబంధించిన చట్టాలు, హక్కులు, రక్షణ చర్యలపై విస్తృతంగా వివరించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు భద్రతా కవచంలా పనిచేసే 'శక్తి' మొబైల్ యాప్ ను ప్రతి మహిళ తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా నిమిషాల్లోనే పోలీసు సహాయం అందుతుందని, మహిళల భద్రతే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యతని స్పష్టం చేశారు.

అలాగే, నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, ఓటీపీలు పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. వేధింపులకు గురయ్యే మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 181 ద్వారా వన్ స్టాప్ సెంటర్‌లో లభించే ఉచిత న్యాయ, వైద్య, మానసిక కౌన్సెలింగ్ సేవల గురించి ఎస్సై రాములమ్మ వివరించారు. "భయం వీడి ఫిర్యాదు చేయండి" అంటూ అధికారులు మహిళలకు ధైర్యం నింపారు. కార్యాలయంలో గానీ, బయట గానీ ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, ఫిర్యాదు చేసిన వారివివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం మహిళా ఉద్యోగులు వ్యక్తపరిచిన సందేహాలకు అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు. ఈ అవగాహన సదస్సులో బ్రాండిక్స్ కంపెనీ ప్రతినిధులు, అలాగే అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వరదబాధితులకు వరదసహాయం నగదువిడుదల

-టిడిపిపార్టీ మండలఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్,



**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.23**

జూన్,జులై,ఆగష్టు,సెప్టెంబర్,నెలలోవచ్చినగోదావరి వరదలుకారణంగా వరదబాధితులు నానాఇబ్బందులు పడ్డారు.ఈ విషయాన్ని స్వయంగా చూసిన రంపచోడవరం నియోజకవర్గంఎమ్మెల్యే మిర్యాలశిరీష,దేవి వరద బాధితులసమస్యలను మనరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలియజేయడంతో వరదబాధితులు ఎదురు చూస్తున్న వరదసహాయం నగదును ఎట్టకేలకు జిల్లా కలెక్టర్,ద్వారా వరద బాధితులకు వరదసహాయం అదే విధంగా ఊరట కలిగించారు.వరదబాధితులకు నేరుగా వారివారి ఖాతాలోనగదు జమఅయ్యో అవకాశంఉంది. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్,ద్వారారూ.3000 ఆర్థిక సహా యంఅదేవిధంగామండలాల వారీగా నిధుల విడుదల చేశారని,వి.ఆర్.పురంటిడిపి మండలఅధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,ఒక ప్రకటనలోతెలిపారు.రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాలశిరీష,దేవికుకృతజ్ఞతలు తెలిపారు.. మండలాల వారీగా వరద ప్రభావిత కుటుంబాలు చింతూరుమండలం 4,086,కూనవరంమండలం10,337 వి.ఆర్.పురం మండలం10,313, ఎటపాకమండలం 9 మొత్తం వరద ప్రభావిత కుటుంబాలు 27,778 ఆర్థిక సహాయం వివరాలు రూ.3000 ఆర్థిక సహాయం పొందే కుటుంబాలు 24,745 గృహము నష్టానికి రూ.10,000 అందే కుటుంబాలు 299 జిల్లాకు మొత్తం మంజూరైన ఆర్థిక సహకారం:రూ.12,04,89,235,ఇలాంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు అందించడంలో మా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతాయని,వరద బాధితులకు అండగా నిలుస్తుందని,తెలుగుదేశంపార్టీ మండలఅధ్య క్షులు బొర్రానరేష్,కుమార్,కొనియాడారు.

## విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ఆత్మీయ సమావేశం

### పథకాలు పారదర్శకంగా అమలు చేయాలని ఎమ్మెల్యే గణబాబు సూచన



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 23 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం, గోపాలపట్నం నందు "డిన్నర్ విత్ ఆఫీసర్స్ అండ్ క్యాడర్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో జరిగి, 90, 91వ వార్డుల సచివాలయం సిబ్బంది, క్యాడర్‌తో కలిసి ఆత్మీయ వాతావరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయి పారదర్శకతతో ప్రజలకు అందేలా సచివాలయం సిబ్బంది కృషి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పథకాలపై జారీ అయిన జీవోలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వార్డ్ స్థాయిలో ఉన్న శానిటేషన్, వాటర్ సప్లై వంటి మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

ప్రజలతో నిత్యం మమేకమై పనిచేసే సచివాలయం వ్యవస్థ మరింత బలపడాలని, ప్రభుత్వ, ప్రజల మధ్య నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ తరహా సమావేశాలు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత మౌర్యసింహ, జోనల్ కమిషనర్లు రాము, శంకరరావు, 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ, వాటర్ సప్లై డీఈ వీరయ్య పాల్గొన్నారు. అలాగే కూటమి నేతలు నారిపిన్ని సత్తిరాజు, శరగడం అరుణ్ కుమార్, బంగారు తులసిరామ్, బొడ్డేటి విజయ్, దాడి రమేష్ నాయుడు, జ్యోతి బాబీ, నరవ అనూష, పట్నాల అరుణ్ కుమార్, కొల్లి అప్పారావు, ఉప్పెటి శివ, కుమార్, నాగు, నరేంద్ర తదితరులు హాజరయ్యారు. అదేవిధంగా రెవెన్యూ, జీవీఎంసి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, బూత్ స్థాయి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశం అధికార యంత్రాంగం మరియు పార్టీ క్యాడర్ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసిన సందర్భంగా నిలిచింది.

## బిసి బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్.డిసెంబర్ 23 :**మండపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ బిసి బాలికల కళాశాల బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ గదులు, బాత్ రూమ్, కిచెన్ లను పరిశీలించారు. అనంతరం అక్కడి విద్యార్థులతో మాట్లాడి, భోజనం, వసతి, పరిశుభ్రత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాత్ రూమ్ లను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, బక్కెట్లు, మగ్గులు ఏర్పాటు చెయ్యాలని వార్డెన్ ను ఆదేశించారు. వసతి గృహంలో నెలకొన్న సమస్యలను హాస్టల్ వార్డెన్ ను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్.డబ్యూ.ఒ సౌజన్య, తదితరులు ఉన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఏపీఎల్ఏ కమిటీ సభ్యులు

### తోట త్రిమూర్తులు, బండారు శ్రావణి దేవస్థానం సాంప్రదాయబద్ధంగా ఆహ్వానం





**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 23** : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవమైన సింహగిరిపై కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం ఏపీఎల్ఏ కమిటీ చైర్మన్ తోట త్రిమూర్తులు, బండారు శ్రావణి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న సభ్యులను దేవస్థానం సంప్రదాయబద్ధమైన మర్యాదలతో ఘన స్వాగతం పలికింది. ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారితో పాటు ఇతర అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, సాదరంగా స్వాగతించారు.అనంతరం ఆలయ ఆచార సంప్రదాయాలను అనుసరిస్తూ భక్తుల కోరికలు తీర్చే కల్పవృక్షంగా ప్రసిద్ధిగాంచిన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, తన మొక్కులు చెల్లించుకున్నారు. తరువాత అంతరాలయంలో వెలసిన సింహాద్రి అప్పన్న శ్రీ స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేదమంత్రోచ్చారణలతో త్రిమూర్తులు, శ్రావణికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఏఈఓ స్వామివారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ధనుర్మాస ఉత్సవాల పవిత్ర సందర్భంలో సింహగిరి క్షేత్రాన్ని దర్శించుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఆలయ ప్రాశస్త్యం, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యాల పెంపునకు దేవస్థానం చేపడుతున్న చర్యలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గజ్జనపూడిలో ఘనంగా హిందూ సేవా సమ్మేళనం.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 23:**కాకినాడ జిల్లా ప్రతిపాడు మండల గజ్జనపూడి గ్రామంలో శివాలయం వద్ద హిందూ సేవా సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివేకానంద యూత్ అధ్యక్షులు మంతిన పద్మనాభ రాజు,ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్తు ప్రముఖులు హాజరయ్యారు.భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, హిందూ ధర్మ పరిరక్షణ లక్ష్యంగా ఈ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

1925లో ప్రారంభమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం (ఆర్.ఎస్.ఎస్) వంద సంవత్సరాల సేవా ప్రయాణాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. హిందూ సమాజాన్ని ఐక్యంగా నిలబెట్టడం, యువతలో దేశభక్తి, ధర్మపరిరక్షణ భావన పెంపొందించడమే ఈ సమ్మేళన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యభాస్కరేంద్ర సరస్వతి (ఉత్తర కాశీ)పెమ్మరాజు సత్యరామచంద్రరావు (ఆర్. ఎస్. ఎస్. గోదావరి విభాగ్ కుటుంబ సంయోజక్, పిఠాపురం)

వరలక్ష్మి నరసింహరాజు (శ్రీచక్రసమేత రాజరాజేశ్వరిదేవి పీఠం, గజ్జనపూడి),తేలు రామకృష్ణ, దాకారపు కృష్ణ,పల్లా దుర్గ, పడాల సతీష్,పల్లా దేవుళ్ళు, నమ్మి వీరబాబు, గాది సతీష్, వివిధ హిందూ సంస్థల ప్రతినిధులు, మేధావులు,పలువురు ధార్మిక నాయకులు హాజరయ్యారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com